# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :3ఇ-00 (కాంప్లిమెంటరీ కాపీ) శుక్రవారం19 జులై2024 పేజీలు : 12 Digital Edition


## పట్టాలు తప్పిన చండీగఢ్- దిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు


ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



ఉత్తర్‌ప్రదేశ్‌లో రైలు ప్రమాదం సంభవించింది. గొండా– మాంకాపూర్ స్టేషన్ల దగ్గర చండీగఢ్ – దిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో 10బోగీలు పట్టాలు తప్పడంతో పలు వురికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో రైల్వే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు..ఈ ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆరా తీశారు. క్షతగాత్రులకు సరైన చికిత్స అందించా లని, సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## తెలంగాణలో భారీ వర్ష సూచన

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



తెలంగాణలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లాల్లో శుక్రవారం ఉదయం లోపు అతి భారీ వర్షం కురియనున్నదని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పై రెండు జిల్లాలతో పాటు వరంగల్, హన్మకొండ, కరీంనగర్, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, సూర్యాపేట్, మహబూబాబాద్ జిల్లాల్లో కూడా ఓ మోస్తరు వర్షం కురియనున్నదని తెలిపింది.

## శ్రీవారి దర్శన టికెట్ల రోజు వారి కోటా వెయ్యికి పరిమితం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



తిరుమల శ్రీవారి దర్శనానికి పెరుగుతోన్నభక్తుల రద్దీ దృష్ట్యా, సామాన్య భక్తులకు మరింత ప్రాధాన్యత పెంచేందుకు వీలుగా తితిదే చర్యలు తీసుకుంది. జులై 22 నుంచి దర్శన టికెట్ల రోజు వారి కోటాను వెయ్యికి పరిమితం చేసింది. ఇందులో భాగంగా ఆన్లైన్లో ఏ మార్పు చేయకుండా 500, ఆఫ్లైన్లో 1000 టికెట్లు మాత్రమే జారీ చేయనున్నారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో 900 శ్రీవాణి టికెట్లను మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికగా ఇస్తారు. మిగిలిన 100 టికెట్లను శ్రీవాణి దాతలకు విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కౌంటర్లలో అందుబాటులో ఉంచారు. బోర్డింగ్ పాస్ ద్వారా తిరుపతి ఎయిర్పోర్ట్ కౌంటర్లో మాత్రమే ఈ ఆఫ్లైన్ టికెట్లు జారీ చేస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని తితిదే కోరిం

# రుణమాఫీ అమలు చేశాం...

## రైతులను రారాజులు చేయడమే ప్రజాప్రభుత్వలక్ష్యం:ముఖ్యమంత్రి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



వ్యవసాయాన్ని పండుగలా మార్చి, రైతులను రారాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆ క్రమంలో రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయడం ఓ చరిత్రాత్మక విజయమని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన రైతు రుణమాఫీ, తర్వాత మళ్లీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ పథకం.. రైతు సంక్షేమ విధానాల్లో ఓ గొప్ప కార్యక్రమంగా, యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని సీఎం ఉద్ఘాటించారు.రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డగోలు మాటలు చెప్పే అలవాటు గాంధీ కుటుంబానికి లేదని, కాంగ్రెస్ పార్టీ మాటిస్తే అది శిలాశాసనం లాంటిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలోనైనా, ఆరు గ్యారంటీల అమలు విషయంలోనైనా, నేటి రైతు రుణమాఫీ విషయంలోనైనా ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందని ముఖ్యమంత్రి తెలిపారు.రైతు రుణమాఫీ తొలివిడత నిధులను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రిగారు సచివాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 577 రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వేలాదిమంది రైతులను ఉద్దేశించి మాట్లాడారు.రూ. 1లక్ష లోపు అప్పులున్న రైతులు ఈరోజుతో రుణ విముక్తులయ్యారని, జులై చివరిలోగా రూ. 1.5లక్షల రుణాలున్నవారు, ఆ తర్వాత రూ. 2లక్షల రుణాలున్నవారి ఖాతాల్లోనూ డబ్బులు వేసి ఆగస్టు నెల పూర్తి కాకముందే రూ. 31 వేల కోట్ల రుణమాఫీ చేసి తీరుతామని సీఎం చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత 8 నెల్లోనే ప్రజలకు రూ. 29వేల కోట్ల విలువైన సంక్షేమాన్ని అందించామని సీఎం తెలిపారు.అనంతరం పలువురు రైతులకు రుణమాఫీ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహా దారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు శ్రీ కె కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రులు శ్రీ దామోదర రాజనర్సింహ, శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీ జూపల్లి కృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శం గా రుణమాఫీ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:




కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలాశాసనని మరోసారి రుజువైందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . రూ.1 లక్ష వరకు రుణమాఫీ చేస్తూ నిధులను విడుదల చేశారు .ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... రైతు డిక్లరేషన్లో చెప్పినట్లుగా రుణమాఫీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎన్ని సవాళ్లు ఎదురైనా రుణమాఫీని అమలు చేస్తున్నామన్నారు. నాడు తెలంగాణ ఇచ్చి సోనియా గాంధీ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం రుణమాఫీ అమలును నెరవేర్చిందన్నారురైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని... పాస్ బుక్ మాత్రమే ప్రాతిపదిక అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొంతమంది రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక అని అసత్యాలు, అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. కానీ రుణమాఫీకి పాస్ బుక్ మాత్రమే కొలబద్ద అన్నారు. కొంతమంది దొంగమాటలు నమ్మవద్దన్నారు. రుణమాఫీ కావాలంటే భూమి ఉండాలి... పాస్ బుక్ ఉండాలి... రుణం తెచ్చుకొని ఉండాలని వ్యాఖ్యానించారు. రుణమాఫీకి సంబంధించి ఏదైనా సాంకేతిక లోపం వస్తే బ్యాంకు అధికారుల వద్దకు వెళ్లాలని సూచించారు. వారు కూడా సహకరిస్తాన్నారు.బీఆర్ఎస్ 2014లో రుణమాఫీ చేస్తామని హామీఇచ్చిందని, 2018లోనూ అదే హామీ ఇచిఅధికారంలోకి వచ్చిందని, కానీ అమలుచేయలేదని విమర్శించారు. కానీ మనం ఎనిమిదినెలల్లో మాటను నిలబెట్టుకున్నామన్నారు.తద్వారా ఆదర్శవంతమైన పాలనఅందిస్తున్నామన్నారు. తన జీవితంలో ఇదిమరుపురాని రోజు అన్నారు. రైతును రాజునుచేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు.రైతులు తలెత్తుకునేలా ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## నేను రాజీనామాకు సిద్ధం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఫైరయ్యారు. రుణమాఫీ చేస్తే తన పదవికి రాజీనామా చేస్తామన్నోళ్లు పారిపోతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సమాధానమిచ్చారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. “తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయావ్. కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, వెన్నుచూపి పారిపోవు. నిరంతరంగా పారిపోయిన చరిత్ర నీది, అనునిత్యం ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర నాది. పదవుల కోసం మీరు పెదవులు మూసుకొని కూర్చుంటే, మంత్రి, ఎమ్మెల్యే పదవులను సైతం తృణ ప్రాయంగా భావించి రాజీనామా చేసిన చరిత్ర నాది. నాకు పదవులు కొత్త కాదు, రాజీనామాలు కొత్త కాదు. ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు నా వల్ల మంచి జరుగుతుందంటే నేను ఎన్నిసార్లు పదవులకు రాజీనామా చేయడానికైనా వెనుకాడను. మరోసారి చెబుతున్నా.. ఆగష్టు 15 వరకు రాష్ట్రంలోని రైతులందరికీ 2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు ( అందులోని 13హామీలు) సంపూర్ణంగా అమలు చేసి చూపించు. నేను రాజీనామాకు సిద్ధం చేయని పక్షంలో నువ్వు సిద్ధమా?” అని ప్రశ్నించారు.

## డీజీపీ నీ కలిసిన రిటైర్డు పోలీస్ అధికారుల సంఘం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

తెలంగాణ రిటైర్డు పోలీస్ అధికారుల సంఘం నాయకులు గురువారం రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన డాక్టర్ జితేందర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఆయనను మర్యాద పూర్వకంగా సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ ఐజీ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సీవీ శేషగిరి రావు, టీ.నరసింగరావు, కార్యనిర్వహక కార్యదర్శి రాజయ్య, సంయుక్త కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గోపాలరాజు, సుకుమార్ రెడ్డి, కే.గోవర్ధన్ రెడ్డి తదితరులు డీజీపీ నీ కలిసిన వారిలో ఉన్నారు. అసోసియేషన్ కు సంబంధించిన అంశాలు, భావన నిర్మాణం, పెండింగ్ బిల్లులపై డీజీపీ తో చర్చించామని, ఆయన సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి, పెండింగ్ బిల్లుల సత్వర విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఈసీ సభ్యుడు గోవర్ధన్ రెడ్డి తెలిపారు.



## ‘ఏం సాధించారని కాంగ్రెస్ పార్టీ సంబురాలు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులరుణాలను మాఫీ చేస్తూ వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు రైతులతో కలిసి సంబురాలు చేసుకుంటున్నాయి. కాగా, కాంగ్రెస్ సంబురాలపై బీజేపీ ఎంపీ, కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు.రైతుల రుణమాఫీపై బండి సంజయ్ తాజాగా స్పందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ..’ఏం సాధించారని కాంగ్రెస్ పార్టీ సంబురాలు చేసుకుంటుంటోంది. రబీ, ఖరీఫ్లో రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా? నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకా?’ అని నిలదీశారు. ఇదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రుణమాఫీ డ్రామా ఆడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు

# అమ్మ మాట అంగన్వాడీ బాట



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల ప్రాజెక్టు పరిధిలో అనుమల 1 అంగన్వాడి సెంటర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట షెడ్యూల్ ప్రకారం సమావేశం ఏర్పాటు చేయడమైనది ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ టి ఎల్లమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది సిడిపిఓ సువర్ణ అమ్మ మాట అంగన్వాడి బాట గురించి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని పిల్లలకు వారి వయసును బట్టి ఆటపాటల ద్వారా విద్య అందించడంతో బాటు వారికి ఒక పూట భోజనం గుడ్డు మురుకులు ఇవ్వడం జరుగుతుంది అని ప్రతి ఒక్క తల్లి రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రంనకి పంపించాలని చెప్పడం జరిగింది అలాగే గర్భిణీ బాలింతలు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో భోజనం చేయాలని అలా చేయడం వలన గర్భిణీ బాలింతలకు ఒక పూట సంపూర్ణ పోషకాలు అందుతాయని దానితోపాటు అక్కడే ఐరన్ పోలిక్ యాసిడ్ మరియు క్యాల్షియం కూడా తీసుకోవడం వల్ల ఐరన్ శాతం క్యాల్షియం కూడా సమృద్ధిగా ఉంటుందని పిల్లల పోషణ స్థాయి గురించి క్రమంగా బరువు పెరుగుదల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే, రమాదేవి,స్కూల్ టీచర్ కృష్ణమరాజు,ఆశ సత్యవతి,ఆర్ పి లు, అస్రు,రోజా రాణి,అంగన్వాడీ టీచర్ పద్మమ్మ,హెల్పర్ నాగమ్మ,మహిళలు, పిల్లలు,కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగింది.......

# సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఫేక్ బ్యాంకు పేరిట వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారు. దీన్ని మనము యాక్సెప్ట్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది,అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్ళున్నది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే / ఫోన్ పేమరియు యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రేండింగ్ లో వున్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా ఏపీకే ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా %షషఒ.ఎఎవతీఎతీఅఎవ.గ్రశీఙ.అఅ% లో రిపోర్ట్ చెయ్యండి.నూకల వేణు గోపాల్ రెడ్డి, డి.ఎస్.పి సైబర్ సెక్యూరిటీ బ్యూరో. తెలియజేశారు.

# హర్షం వ్యక్తం చేసిన గ్రామీణ వైద్యులు




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల డివిజన్ గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి మరియు గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రులు జిల్లా కలెక్టర్లు జిల్లా ఎస్పీల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం లోని ఆర్ఎంపి,పీఎంపీ గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందని అధ్యయనం చేసి అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య మరియు గ్రామీణ వైద్యుల సంఘం చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి పి.ఎం.పి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వపరంగా న్యాయం జరిగే విధంగా అధికారిక చర్యలు చేపట్టడం మరి హర్షించదగ్గ విషయమని వారు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం లోని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని వారు అన్నారు మరొకసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ గ్రామీణ వైద్యుల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని వారు అన్నారు.

# మానవుని మనుగడకు చెట్లు అవసరం మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి .




ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున పెద్దపల్లి పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్ లో చైర్ పర్సన్ మమతా రెడ్డి చేతుల మీదుగా ఇంటింటికి పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, మానవ మనుగడకు ముఖ్యమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు అని, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ అనిల్ కుమార్,నర్సరీ ఇంచార్జ్ సదానందం, మెప్మా ఆర్ పి అజ్మీత,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం కి, ఆశ వర్కర్ల వినతి పత్రం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఆశ వర్కర్స్ 15 రోజుల పాటు సమ్మెలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిపేస్టో హామీలు, 2024 పిబ్రవరి 9న ఆరోగ్య శాఖ కమిషనర్ ,ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలనీ పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు. ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి.





ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

రాత్రి వేళలో ఆక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేస్తామని సుల్తానాబాద్ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు . సుల్తానాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో మండలంలో ఉన్న ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ ల యజమానులతో సమావేశం నిర్వహించారు. సుల్తానాబాద్ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, మానేరు పరిసరాల ప్రాంతం నుండి వివిధ గ్రామాలకు అవసరాల నిమిత్తం ట్రాక్టర్ల ద్వారానిరంతర ఇసుక రవాణా చేయవద్దని, ఉదయం ఆరు నుండి,సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే రవాణా చేయాలని, తరువాత రవాణా చేసే ట్రాక్టర్ల పై భారీ జరిమానా విధిస్తూ, ట్రాక్టర్లను సీజ్ చేస్తామని తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు. రెవెన్యూ, పోలీస్, మైనింగ్ మూడు శాఖల సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



# 800 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్ ను పాల్వంచలో నెలకొల్పాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచవిద్యుత్ ఉత్పత్తి చేయటానికి అన్నీ వనరులు వున్న పాల్వంచలో 800 మెగావాట్ల సామర్ధ్యం గల విధ్యుత్ ప్లాంట్ ను నెలకొల్పాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల అనంతరం పర్యటనకు మొదటిసారి ఆదివారం సాయంత్రం పాల్వంచ కు వచ్చిన సందర్భంగా కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ బృందం ఎంపీ ని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కొత్వాలలి మాట్లాడుతూ పాల్వంచలో కర్మాగారం నిర్మాణానికి నీరు, బొగ్గు, అనువైన 500 ఎకరాల స్థలం,రైల్వే ట్రాక్, యాష్ పాండ్ వంటి అన్నీ సౌకర్యాలు ఉన్నాయని,తద్వారా నిరుద్యోగ సమస్య నివారణ, ఉపాధి కల్పనకు అవకాశాలు మెరుగుపడతాయని కొత్వాల తెలిపారు.స్పందించిన ఎంపీ పాల్వంచ కేటీపీఎస్ అధికారులతో చర్చలుఈ విషయమై స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి వెంటనే కేటీపీఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఏం.ప్రభాకర్ రావు, 7వ దశ ఇంచార్జి చీఫ్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు,ఎస్.ఈ యుగపతి, విధ్యుత్ అధికారులతో చర్చించారు.



# శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయంలో తొలి ఏకాదశి పూజలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో శ్రీ ఆది మహావిష్ణు దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా దేవాలయంలో స్వామివారికి హెూమాలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు వేద పండితుల చేత స్వామివారి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున దేవాలయాలకు వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు అదేవిధంగా దేవాలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగినది. అదేవిధంగా ఈ యొక్క తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారువారికి గ్దేవాలయ కమిటీ వారు ఘన స్వాగతం పలికారు. దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతుల ను నిశాలువాతో సత్కరించారు. అదే విధంగా మహిళా భక్తులు భజనలతో పాటలతో దేవాలయ ప్రాంగణమంతా మారిమోగి పోయింది. స్వామివారి పల్లకి సేవ చెరువు కట్ట మీద ఉన్నటువంటి దేవలమ్మ తల్లి దేవాలయం వరకు స్వామివారిని ఊరేగింపుగా పల్లకి సేవ దేవాలయం వారు భక్తుల సమక్షంలో భక్తుల చేత నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుఉబ్బు వెంకటయ్య దేవలమ్మ నాగారం మాజీ ఎంపీటీసీ సురుగు రాజమ్మ సురకంటి మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ వరకాంతం రంగారెడ్డి మాజీ ఎంపీటీసీ వరకాంతం సరళ దేవి గట్టు సుధాకర్ కొయిగురు బాబు జంగం శ్రీనివాసరెడ్డి బొమ్మ మైసయ్య సురుగు శ్రీనివాస్ అత్తాపురం వెంకటరెడ్డి మునుకుంట్ల వెంకటేశం. చీమర్ల లింగస్వామి బొమ్మ తిరుమల బొమ్మ రాములు వరకాంతం రంగారెడ్డి చీమకండ్ల శ్రీనివాస్ ఎలె రమేష్ సురుకంటి నరేందర్ రెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ఫిర్యాదుల నమోదుకు 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ తో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ సూచించారు.వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసీబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయవచ్చు రుణమాఫీ పథకంపై రైతులు ఫిర్యాదులను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న సాగు పనులపై కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియపై వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పూర్తిస్థాయిలో బుకింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. నాట్లు వేసేందుకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, మండల స్థాయిలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు భీమా పథకం క్రింద సంబంధిత రైతు కుటుంబాలకు పది రోజుల కంటే ఆలస్యం కాకుండా లబ్ది చేకూరేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రుణమాఫీ టోల్ ఫ్రీ నెంబర్ 18005995459 ను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎల్.డి.ఎం.వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను. బిసి (డీ) నుండి బీసీ (ఏ) కి మార్చాలని ఎమ్మార్వో కి వినతి





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, పట్టణం జూలై 18

ముదిరాజ్ కులస్తుల సమస్యలపై ప్రభుత్వ స్పందించాలనే నిరసిస్తూ గురువారం మంచిర్యాల ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ప్రధాన డిమాండ్ గా బీసీ( డీ) నుండి బీసీ (ఏ )లోకి మారాలని తమ నిరసన ప్రభుత్వానికి తెలియాలని వేణు వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకొని సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని కోరుకుంటున్నట్లు మంచిర్యాల ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు గరిగంటి కొమరయ్య తెలిపారు. జిల్లా నాయకులు కంకణాల శ్యామ్, పిట్టల తిరుపతి, బూతపల్లి రాజేశం, మల్లేష్, చందు, శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ స్వప్నకు ఈ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కులానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లే అందుకే ఈ ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. తమ కులం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి లబ్ధి పథకాలు అందేలా చూడాలని కోరారు. మచ్చల వేట మీద ఆధారపడి తమకు బ్యాంకు రుణాలతో పాటు సబ్సిడీ పథకాలు అమలయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



43వ వార్డులో కేక్ కట్ చేసిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు బత్తుల ఝాన్సీ రమేష్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట శాసనసభ్యులు మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా43 వ వార్డులో మున్సిపల్ కోఆప్షన్ బత్తుల ఝాన్సీ లక్ష్మీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రముఖ న్యాయవాది నల్లకుంట్ల అయోధ్య, నిమ్మనగొట్టి వెంకన్న, వెంకటయ్య, శంకర్,బాలు, రవి, బాలయ్య సారంగుల శ్రీనివాస్, వాడపల్లి గురువయ్య ప్రమీలా,రోజా,రేణుక జ్యోతి ,లక్ష్మీ రత్నమాల,నిర్మల, రాజేశ్వరి, కుంచం కుమారి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న మహిళను అరెస్టు చేసిన మందమర్రి పోలీసులు.



1.1 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం లో గంజాయి అమ్ముతున్న మందమర్రి చెంచు కాలనీకి చెందిన గుర్రాల అనిత అనే మహిళను బుధవారం మందమర్రి పోలీసులు అరెస్టు చేశారు.బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.మందమర్రి పట్టణం విద్యానగర్ కు చెందిన గుర్రాల అనిత తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశతో ప్రభుత్వ నిషేధిత గంజాయని విక్రయించాలని నిర్ణయించుకొని , మక్కల గంగాధర్ , నివాసం విద్యానగర్ మందమర్రి అనే యువకుడుకి కొంత డబ్బు ఇచ్చి గంజాయి తీసుకురమ్మని చెప్పగా, అతను చంద్రపూర్ కి వెళ్లి రెండు కిలోల గంజాయి తీసుకువచ్చి అనితకి ఇచ్చాడు. అనిత ఆమె దగ్గరికి వచ్చే కొంతమంది గుర్తు తెలియని వినియోగదారులకి ఒక్కొక్క ప్యాకెట్ 300 రూపాయల చొప్పున అమ్మి లాభాలు పొందేది. పోలీసులకి వచ్చిన పక్క.సమాచారం మేరకు గుర్రాల అనిత నివాసం యొక్క పరిసర ప్రాంతాలలో తనిఖీ చేయగా ఆమె వద్ద ఒక 1 కిలో 100 గ్రాముల గంజాయి లభించింది. అట్టి గంజాయిని స్వాధీన పరచుకొని గుర్రాల అనితను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం అయినది. ప్రభుత్వ నిషేదిత గంజాయిని అమ్మిన కొన్న సేవించిన మరియు రవాణా చేసిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకొని, వారిని జైలుకు పంపడం జరుగుతుంది వారి పైన షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ హెచ్చరించారు. మంచిర్యాల డిసిపి సూచన మేరకు ఏసిపి బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో నేరస్థురాలుని మీడియా ముందుకి హాజరు పరిచినారు గంజాయిని పట్టుకున్న సిఐ మందమర్రి శశిధర్ రెడ్డి మందమారి ఎస్సై, రాజశేఖర్ హెడ్ కానిస్టేబుల్ రాము,గోపి కృష్ణ, సంపత్, మహిళ హెడ్ కానిస్టేబుల్ పద్మ, హెూంగార్డ్ ఆఫీసర్ ఉమా లను రామగుండం సి పి, ఎం. శ్రీనివాస్ ఐ పి ఎస్, ఐజి అభినందించినారు.

## కబ్జాకు గురి అవుతున్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడండి



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణ ప్రాంతంలోసర్వేనెంబర్ 629 లో గల ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమంగా ఆక్రమించుకున్నారని. నివేషన స్థలాలు లేని నిరుపేదలు కనీసం 60 గజాల స్థలాన్ని కావాలని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతూ దరఖాస్తులు పెట్టినప్పటికీ స్పందించని ప్రభుత్వ అధికారులు.ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నప్పటికీ స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని. వెంటనే ప్రభుత్వ అధికారులు కబ్జాకు గురైన ఆరు ఎకరాల భూమిని అర్హులైన నిరుపేదలకు పంచాలని. ఎమ్మార్పీఎస్. దళిత సంఘాల తరపున. తీవ్రంగా ఖండిస్తున్నట్టు. ఎమ్మార్పీఎస్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల సాగర్. అన్నారు. లేనియెడల ఈ ఉద్యమాన్ని ఎమ్మార్పీఎస్. దళిత సంఘాల తరపున రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని. జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మార పెల్లి శ్రీనివాస్ మాదిగ. పర్ల పెల్లి తిరుపతి మాదిగ. ఖండే మహేందర్ మాదిగ. జూపాక సమ్మయ్య మాదిగ. శివ మాదిగ. మైస సాంబయ్య మాదిగ. లు మరియు ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు...



## మహిళలకు ఇచ్చిన గ్యారంటీ హామీలను వెంటనే నెరవేర్చాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



చర్ల మండల కేంద్రంలోని ఆయిల్ బంక్ ఏరియాలో ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం చర్ల మండలం నాయకురాలు షేక్ మెహమద మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి బెల్ట్ షాపులను బందు జేపిస్తామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు ఎక్కడా కూడా ఈ పని అమలు జరగలేదని అన్నారు. చర్ల మండలంలో గుడి బడి గ్రామం అనే ప్రాంతాల భేదం లేకుండా పుట్టగొడుగుల్లా దాదాపుగా గ్రామానికి మూడు బెల్ట్ షాపులు ఉన్నాయని మొత్తం మీద 300కు పైగా బెల్ట్ షాప్ లో ఉంటాయని దీని కారణంగా కుటుంబాలు ఆర్థిక నష్టానికి కలహాలకు గురవుతున్నారని కుటుంబాలు చిందరవందర గందరగోళం అవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు బెల్ట్ షాపులు నియంత్రించాలని వాటిని నడుపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మహిళకు 2500 రూపాయల ఆర్థిక సహకారం ప్రతినెల అందించాలని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని అన్నారు.ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహిళల కల్పించడం సంతోషకరమని కానీ తక్షణమే సరిపడా ఆర్టీసీ బస్సులను నియమించాలని అన్నారు. 4000 రూపాయల పింఛను ఇవ్వాలని అన్నారు.యువతలకు స్కూటీలు ఇస్తానని హామీ ఇచ్చారని ఆ హామీలు నిలబెట్టుకోవాలని అన్నారు. కొత్తగా పెళ్లయిన వారికి తులం బంగారం ఇస్తానన్నారని దాని వెంటనే అమలు చేయాలని అన్నారు.చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలోప్రజలకునాణ్యమైన వైద్యాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకురాలులు సరిత,కృష్ణవేణి, మానస, సమ్మక్కలక్ష్మి, పాల్గొన్నారు.

## ఘనంగా అభివృద్ధి సూర్యుడి జన్మదిన వేడుకలు

– పేదలకు అన్నదానం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సూర్యాపేట జిల్లాను అభివృద్ధిలో రోల్ మోడల్ గా చేసిన ఘనత మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కే దక్కుతుందన్నారు.ప్రజలు అభివృద్ధిని ఆశీర్వదించి మరోసారి మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి సూర్యాపేట శాసనసభ్యుడిగా తిరుగులేని మెజార్టీ ఇచ్చి గెలిపించి హ్యాట్రిక్ విజయం అందించారని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, 40వ వార్డు కౌన్సిలర్ తాహెర్ పాషా, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బత్తుల జానీ యాదవ్, బత్తుల రమేష్, బొడ్డు దుర్గయ్య మచ్చ రాము,గుంజ శ్రీను,బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రైతులకు రుణమాఫీ చేస్తునందుకు హర్షం వ్యక్తం చేసిన సోషల్ మీడియా కన్వీనర్ సతీష్

ప్రజా గొంతుక న్యూస్ /యాదాద్రి (ఆత్మకూర్ ఎం)



ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అన్నదాతలకు ఇచ్చిన ఏక కాలంలో 2లక్షల పంట రుణమాఫీని అమలు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల గొంతుక అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి మరియు క్యాబినెట్ మంత్రులకు శాసనసభ్యులకు పల్లెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ కృతజ్ఞతలు తెలిపారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి రైతుల రాజ్యం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేస్తున్నం అని అన్నారు

## తెలంగాణలో యూనిక్ ఐడీతో ఆరోగ్యశ్రీ కార్డులు!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణలో రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని యూనిక్ ఐడీతో ప్రభుత్వం కొత్త కార్డులు ఇవ్వనుంది. దీనినే హెల్త్ ప్రొఫైల్‌కు లింక్ చేసి,డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏటా ఆరోగ్యశ్రీకి రూ. 1,100 కోట్లు ఖర్చవుతుండగా అదనంగా రూ.400 కోట్లు పెరగొచ్చని అంచనా. కాగా రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అందరికీ ఆరోగ్య శ్రీ వర్తిస్తుందని సీఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## అగ్ని ప్రమాద బాధితులకు స్వయంగా ఆర్థిక సహాయం అందజేసిన జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్... సబ్బని వెంకట్



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు పునరావసం కల్పించాలినష్టపోయిన కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలిహుజురాబాద్ పట్టణంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా సమీపాన గల చిరు వ్యాపారస్తులకు చెందిన అనేక పళ్ళ దుకాణాలు... మెకానిక్ షాపులు... కొబ్బరి బొండాల దుకాణం... చెప్పుల షాపు వంటి వివిధ రకాల షెడ్లు సోమవారం అర్ధరాత్రి అగ్నికి ఆహుతి అయిన విషయం విధితమే. విషయం తెలియగానే మరుక్షణమే ప్రముఖ సామాజికవేత్త... జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్... ప్రముఖ రాజకీయ విశ్లేషకులు అయినటువంటి సబ్బని వెంకట్ బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 5000 రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించడమే కాకుండా గురువారం ఉదయం హుజరాబాద్ కు వచ్చి బాధితులను స్వయంగా కలుసుకున్న వెంకట్ ఒక్కొక్కరికి 5 రూపాయల నగదు పరిహారాన్ని సహాయాన్ని అందించడం జరిగింది. అగ్ని ప్రమాద ఘటనలో నష్టపోయిన బాధితులందరూ తమకు దేవుడిలా ఆర్థిక రూపేనా ఆదుకున్న సబ్బని వెంకట్ కు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం 31 మంది బాధితులు ఉండగా... ఒక్కొక్కరికి 5000 చొప్పున 1,55 వేల రూపాయలను వెంకట్ వ్యక్తిగతంగా అందించి పట్టణ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన ప్రాంతంలో బాధితులతో పాటు పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించి వెంకట్ మాట్లాడుతూ ఇలాంటి అనుకోని సంఘటనలు జరిగి పేదలు రోడ్డున పడిన సందర్భాలు ఎదురైనప్పుడు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి చేతనైనంత ఆర్థిక సహాయం అందించడం ద్వారా మానవతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం నష్టపోయిన బాధితులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించాలని... ఎప్పటి మాదిరిగా బాధితులు తమ వ్యాపారం కొనసాగించుకునేందుకు పునారావాస చర్యలు కూడా తీసుకోవాలని ఈ సందర్భంగా సబ్బని వెంకట్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## యువత డ్రగ్స్ కు బానిస కావొద్దు...



అవగాహన కల్పించిన మధిర సిఐ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య.
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఖమ్మం పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మరియు మైనారిటీ కాలేజీ విద్యార్థులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు , టౌన్ ఎస్ ఐ సంధ్య మరియు వారి సిబ్బందితో ప్రోగ్రాం ఏర్పాటు చేసి అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు టౌన్ ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ కు అలవాటు పడి మీ జీవితాలను ఆగం చేసుకోవద్దని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాదాద్రి లో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలి




ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు దుబ్బ రమేష్ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: నేడు యాదాద్రిలోని లక్కీ ఫంక్షన్ హాల్ లో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ హాజరవుతున్నారని కావున మాదిగ, మాదిగ, ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు దుబ్బ రమేష్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులను ఏబిసిడి వర్గీకరణ చేయాలని దశాబ్దాలుగా ఉద్యమం జరుగుతుందని అయినా కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ విషయంలో జాప్యం చేస్తుందని విమర్శించారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో చొరవచూపి వర్గీకరణ చేయాలని కోరారు. ఇటీవల సూర్యాపేట జిల్లాలో గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలు చోటుచేసుకుంటున్నాయని ఆత్మహత్యలపై విచారణ జరిపి, కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురుకుల విద్యార్థుకు సంబంధించి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ ఉండాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ, ఉపాధ్యక్షులు కనుకు జానయ్య, దుబ్బ సామెల్, దుబ్బ ప్రవీణ్, యాదాస్ గోపి, మహేష్, వెంకటేష్, పాల్గొన్నారు

## రైతన్నకు మాట ఇచ్చాం... నిలబెట్టుకున్నాం



ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- చారకొండ మండలం కేంద్రం నుంచి అచ్చంపేట వరకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రైతులతో రుణమాఫీ సంబరాల్లో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం గా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అచ్చంపేట నియోజకవర్గం రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తుందని తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరో సారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యం చెందిందని, గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీ పై అవాక్కులు చెవాకులు పేల్చడం, అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రూ.రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.తెలుపు రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేస్తారని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకానికి ఇప్పటివరకు రూ.635 కోట్ల 52 లక్షలు విద్యుత్ సంస్థలకు చెల్లించిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వల్ల ఏడు నెలల కాలంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి రూ.280 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. రైతు రుణమాఫీని పండుగ వాతావరణంలో నిర్వహించుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వి. చత్రూ నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్,అచ్చంపేట తాజా మాజీ జడ్పిటిసి మంత్రియ నాయక్,అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్, రాజగోపాల్, గుడ్డటి బాలరాజు,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సుశీల బాయ్, మహబూబ్ అలీ,రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

వలిగొండ ఎస్సై . డి మహేందర్
వలిగొండ జులై 18 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఫేక్ బ్యాంకు పేరిట వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారు. అని వలిగొండ ఎస్సై డి మహేందర్ గురువారం విలేకరులకు తెలిపారు.దీన్ని మనము యాక్సెప్ట్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది,అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్ళున్నది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే / ఫోన్ పేమరియు యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రేండింగ్ లో వున్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా ఏపీకే ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇంస్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా %షఉష.ఎఎవతీఎతీఱఎవ.స్ట్రశీజ.ఱఅ% లో రిపోర్ట్ చెయ్యండి. వలిగొండ ఎస్సై డి మహేందర్.తెలియజేశారు.

## సిఐటియు ఆధ్వర్యంలోఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నా చేసిన వర్కర్స్



ఆశాలకు పెట్టె పరీక్షను రద్దు చేయాలి.
ఫిక్స్ వేతనం రూ,,18,000 లు నిర్ణయించి చెల్లించాలి.

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణం గురువారం సిఐటియు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆశా వర్కర్స్ యూనియన్ మంచిర్యాల, చెన్నూరు ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ఆశా వర్కర్స్ ధర్నా చేసినారు ఈ సందర్భంగా ఎస్.శోభ ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..ఆశా వర్కర్స్ గత 19 సంవత్సరాలుగా కనీస వేతనానికి నోచుకోకుండా అనేక పని భారంతో కాలమెల్లదిస్తున్నారు.గత శాసనసభ ఎన్నికలకు ముందు సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నేటికి నెరవేర్చాలేదు. మాకు ఏ ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయడం లేదు. అని పేర్కొన్నారు జిల్లా ఆశ నాయకులు పద్మ, విజయలక్ష్మి,సరోజ ఆశా మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి ఫిక్స్ వేతనం 18,000 నిర్ణయించి,ఈఎస్ఐ, పీఎఫ్ మరియు ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని, ఇన్సూరెన్స్ 50 లక్షలు,పెన్షన్ రూ. 10వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం 5 లక్షలు, రిజిస్టర్ బుక్కులు , యూనిఫామ్స్,గతంలో పెరిగిన జీతాల ఏరియర్స్, లెప్రసీ ,పోలియో టీకా, ఎలక్షన్ డ్యూటీ బిల్లులు , ఎగ్జామ్స్ సందర్భంగా పని చేసిన బిల్లులు,తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఓరి నారు సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ..ఆశాల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని. ఆశలకు నష్టం కలిగించే పరీక్షను రద్దు చేయాలని, ఆశల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశాల సమస్యలు పరిష్కరించాలి.లేకుంటే రాబోయే రోజుల్లో ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రాణి, హైమావతి మమతా, గురులష్మి, కవిత,భారతి,ఉదయ, గీత, పద్మ, శారదా, లలిత, సుజాత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# రుణమాఫీ జీవో 567ను రైతుల రుణమాఫీకి ప్రయోజనకరంగా సవరించాలి

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య డిమాండ్
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి, నియోజకవర్గ: రాష్ట్ర ప్రభుత్వం తీసుకోచ్చిన జీవో నెం.567 తేది 15.7.2024 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల కొన్ని అంశాలను సవరించి 2లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధిపొందేవిదంగా సవరించాల్సిందిగా సిపిఎం పరిగి ఏరియా కమిటి ప్రభుత్వాన్ని కోరుతూ నేడు పరిగి పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్నవారందరినీ ఒకేకుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వలన కుటుంబంతో విడిపోయి వేరే కాపురం పెట్టుకున్నవారికి రుణమాఫీ వర్తించదు.ఆదార్‌కార్డు, పాస్‌బుక్ డేటా, పిడిఎస్ రేషన్ కార్డు డేటా ఒకటిగా ఉన్న వారికే వర్తింపచేశారు. ఆదార్‌కార్డు లేని వారు, పాస్‌బుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయి. పాసు పుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలింది. అలాగే రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఆదార్‌కార్డు, పాస్‌బుక్, రేషన్‌కార్డు ఉన్న వారికే వర్తింపజేశారు. వ్యవసాయం కొరకు రుణం తీసుకున్న సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ స్వయం సహాయక బృందాలు జాయింట్ లయబిలిటీ గ్రూప్, రైతు మిత్ర గ్రూప్, కౌలుదారులకు ఇచ్చిన లోన్ ఎలిజబిలిటీ కార్డు ఉన్న వారికి రుణ మాఫీ వర్తించదని ప్రకటించారు. వాస్తవానికి ఈ నాలుగు గ్రూపుల్లోని వారు అత్యంత పేదలే కాక దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల్లో ఉండి వచ్చిన వారే ఎక్కువ. రీ%-%షెడ్యూల్డ్ చేసిన రుణాలకు కూడా రుణమాఫీ వర్తించదని నిబంధన చెబుతున్నది. గతంలో కరువులు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు బ్యాంకులు రుణారు 3.5 సంవత్సరాల వాయిదాలపై రీ%-%షెడ్యూల్ చేశారు. వీరికి రుణమాఫీ వర్తించదు. రెండు లక్షలకు మించి రుణం పొందిన వారు, రెండు లక్షలకు పైన ఉన్న అప్పు చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని నిబంధన పెట్టారు.గత 10 సంవత్సరాలుగా బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం వల్ల అసలుకు మించి వడ్డీలు పెరిగాయి. చాలామంది రైతులు రెండు లక్షలకు పైగా బాకీలు ఉన్నప్పటికీ గతంలో ప్రకటించిన 2014,2018 రుణమాఫీ పథకాలు వారికి వర్తించలేదు. అట్టి వారికి రుణం రెండు లక్షలకు పైగా ఉంది. వారు అప్పు చెల్లించగలిగిన స్థితిలో లేరు. ప్రస్తుతం వానాకాలం పంటలు వేయడం ప్రారంభించడంతో రైతుల పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నారు. జూన్%-% సెప్టెంబర్ మధ్య రెండు లక్షలకు పైగా ఉన్న అప్పు చెల్లించడం సాధ్యం కాదు. పిఎం కిసాన్ డేటాకు రుణమాఫీని జోడిరచడం వలన చాలా మంది రైతులు రుణమాఫీ అర్హత కోల్పోతారు. రాష్ట్రంలో 72లక్షల మంది రైతులు ఉన్నప్పటికీ బ్యాంకులు 43లక్షల మందికి మాత్రమే అప్పులిచ్చాయి. పిఎం కిసాన్ పథకం కింద 31 లక్షల మందికే వర్తింపజేశారు. అందువలన పిఎం కిసాన్ డేటాను వర్తింపజేయడం వలన అర్హత కలిగిన వారు రుణమాఫీ పొందలేకపోతారు. 12.12.2018 నుండి 9.12.2023వరకు ప్రకటించిన రుణమాఫీని వర్తింపజేయడానికి కొన్ని బ్యాంకులు జనవరి2024 నుండి రుణాలను కొత్త రుణాలుగా రీ%-%షెడ్యూల్ చేశాయి. గతం నుండి బ్యాంకులు బుక్ అడ్జెస్ట్‌మెంట్ ద్వారా రైతులకు రుణాలు పెంచుకుంటూ వస్తున్నాయి. అందువల్ల 9.12.2023 తర్వాత రీ%-%షెడ్యూల్ చేసిన రుణాలకు లేదా బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేసిన రుణాలకు రుణమాఫీని వర్తింపజేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. ఇందుకు అనుగుణంగా జీవోను సవరించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు ఎహ్.సత్యయ్య,రఘురాం,సీచ్.సత్యయ్య,వెంకటయ్య,అనంతయ్య,నర్సిములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పడకేసిన జల్ పల్లి మున్సిపాలిటీ పారిశుద్ధ్యం..

డెంగ్యూ నివారణ చర్యలో భాగంగా మున్సిపల్ అధికారుల సమీక్ష సమావేశంలో అధికారుల అలసత్యం బట్టబయలు..
అధికారుల ఆలసత్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూలై 18 చిక్కిరి.(శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గంలోని జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన డెంగ్యూ నివారణ చర్యలో భాగంగా అధికారులతో జరిపిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలుసబితా ఇంద్రారెడ్డి.. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశంలో ముఖ్యంగా ప్రజలు డెంగ్యూ బారిన పడకుండా నివారణకు చర్యలు ఎలా తీసుకోవాలి శానిటేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేయటం జరిగినది, మరియు సిబ్బంది కొరత, అధికారుల అలసత్యం మీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ... ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా శానిటేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డెంగ్యూని అరికట్టాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ఒక అడుగు ముందుకు వేసి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఉదయం 5 గంటల నుంచి నేను స్వయంగా పాల్గొంటాను, అదేవిధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్, గౌరవ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం

ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి
వలిగొండ జులై 18 ప్రజా గొంతుక ప్రతినిధి

రైతులకు ఇచ్చిన మాట ప్రకారం గా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి తీరుతామని చెప్పామని ఆ మాట నిలబెట్టుకున్నామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ యువ నాయకులు కాబోయే భావి ప్రధాని. రాహుల్ గాంధీ.ఇచ్చిన మాట ప్రకారంగా ఒకేసారి రెండు లక్షల రూపాయలు మాఫీ చేయడం హర్షించదగ్గ.విషయమని ఆయన అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాది 25 వేలు చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్.ప్రభుత్వం ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి పెట్టినప్పటికీ రుణమాఫీ చేయడంలో వైఫల్యం చెందిందని ఆయన అన్నారు నిన్న మొన్న అవాకులు చివాకులు మాట్లాడిన బిఆర్ఎస్ నాయకులు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని ఆయన అన్నారు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తే తను రాజీనామా చేస్తాం అన్న. హరీష్ రావు ఎక్కడ అని ఆయన అన్నారు రాజీనామా ఎప్పుడు చేస్తారో చెప్పాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు.నూతి రమేష్ పాశం సత్తిరెడ్డి బోళ్ళ శ్రీనివాస్ కంకల కిష్టయ్య కాసుల వెంకన్న సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రజల మనిషి

సి వై పుల్లయ్య
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.
ఇరుగు పుల్లారావు



కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు విప్లవోద్యమం లో ప్రజల కోసం ఎనలేని త్యాగం చేశారని, ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం కార్యకర్తలు పోరాడాలని సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై పుల్లయ్య, వైరా డివిజన్ కార్యదర్శి అర్జున్ రావు, పార్టీ మండల కార్యదర్శి ఎలా దండి బాబు ఒక ప్రకటనలోపిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు అకాల మృతి చెందటంపై వారు నివాళులర్పించారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన గారి పెతనాన్న రాయల వెంకట నారాయణ, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచాడని, ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవోద్యమంలో కొనసాగడని వారు తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎన్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పిడిఎస్సి లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని వారు తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పో దుభూముల కోసం పోరాటాలు చేశాడని వారు తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి గుంటూరు,హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు. ఎన్నో ఎన్కౌంటర్లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని వారు తెలిపారు. కాచన పల్లి ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు.కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని వారు పిలుపు ఇచ్చారు.

# తాడిచెట్టు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.





ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు

ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన పల్లె లక్ష్మయ్య గౌడ్ గత నెలలో వృత్తిరీత్యా తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిన విషయం గమనించిన సహచర గీత కార్మికులు, కుటుంబ సభ్యులు బాధితుని హుటాహుటిన ఆసుపత్రికి తరలింకారు. బాధితుడు చికిత్స పొందుతూ మృతి చెందినాడు.ఈ విషయాన్ని తెలుసుకున్న సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా , రాష్ట్ర కమిటీ సభ్యులు విషయాన్ని తాడి కార్పొరేషన్ చైర్మన్, ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ కు తెలియజేయగా స్పందించిన వారు వెంటనే , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి బీసీ కార్పొరేషన్ నుండి 25 వేల రూపాయల చెక్కును పల్లె లక్ష్మయ్య భార్య పల్లె అనసూయ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ మాట్లాడుతూ, ఆర్థిక సహాయం అందించడానికి సహకరించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,బీసీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ , లోన్ సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎలిగేడు బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ ,సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గడ్డం అనిల్ గౌడ్, ఎలిగేడు మండల అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్ గౌడ్ , సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బండారు లక్ష్మణ్ గౌడ్, మానకొండూరు మండల అధ్యక్షులు నేరెళ్ళ శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ధర్మోకేబుల్ కార్మికుల సమస్య పరిష్కారానికి జనరల్ బాడీ సమావేశం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో గురువారం ధర్మో కేబుల్ కంపెనీలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు హాజరయ్యారు. ధర్మా కేబుల్ కంపెనీ యాజమాన్యం కార్మికుల పదవి విరమణ మన ప్రభుత్వాలు 62 సంవత్సరాలకు పెంచితే ధర్మ కేబుల్ కంపెనీ కార్మికులకు 56 సంవత్సరాలకే రిటైర్మెంట్ చేస్తుందని కార్మికులు నాగరాజు కి తెలియజేసారు.ఈ సందర్భంగా నాగరాజు కంపెనీ మేనేజ్మెంట్ తో సమావేశం ఏర్పాటు చేసి కార్మికులను రిటైర్మెంట్ 56 సంవత్సరాలకి పదవి విరమణ చేయడం వలన కార్మికులు ఎంతో లాస్ అవుతారని కార్మికులను శ్రమ దోపిడి చేపిస్తూ అన్యాయం చేస్తున్నారని కంపెనీ యాజమాన్యం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కంపెనీ బ్యాలెన్స్ షీట్ చూపించవలసిందిగా నాగరాజు అడగగా కంపెనీ యాజమాన్యం బ్యాలెన్స్ చూపించడానికి ముందుకు రాకపోవడంతో కంపెనీ మేనేజ్మెంట్ కు 20 రోజుల సమయం ఇచ్చారు.ఈ సమయంలో కార్మికుల పదవీ విరమణ 60 సంవత్సరాలకు పెంచాలని లేదంటే ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తామని లేనియెడల డిప్యూటీ కమిషనర్ దృష్టికి సమస్య ను తీసుకువెళ్లి కార్మికుల హక్కులను కాపాడుతామని కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమము ధర్మో కేబుల్ కంపెనీలో జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్ వర్మ జిఎం రిషి కుమార్ హెచ్ ఆర్ మేనేజర్ మనోహర్ రెడ్డి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఫిలిప్స్, జనరల్ సెక్రటరీ వెంకట్ రెడ్డి కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడండి... ఎమ్మార్వో కు వినతి పత్రం ఇచ్చిన దళిత నాయకులు.

రాచపల్లి సాగర్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:




సర్వేనెంబర్ 629 లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి నిలువ నీడలేని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ రాచపల్లి సాగర్. జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 629లో ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు వ్యక్తి ఆక్రమించుకొని కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా తిరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైపోతున్న ఇటు రెవెన్యూ అధికారులు గానీ అటు మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకోకపోవడం దూరంగా ఉందని సాగర్ అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి సర్వేనెంబర్ 629 లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడకపోతే ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారుల వరకు తీసుకువెళ్తామని ప్రభుత్వ స్థలాన్ని కాపాడే వరకు మా పోరాటం కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ భూములు కాపాడాలని లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న ప్రైవేట్ వ్యక్తికి మద్దతు తెలుపుతున్న నాయకుల బండారం కూడా త్వరలోనే బయటపెడతామని అతనికి సహకరిస్తున్న అధికారులు కూడా రేపు ప్రజలకు సమాధానం చెప్పాలని సాగర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ శనిగరపు తరుణ్ రాచపల్లి వంశీ రాచపల్లి రజిని కుమార్ ముంజాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## .గ్రూప్-2,3పరీక్షలలో పోస్టులు పెంచి -పరీక్షలను వాయిదా వేయాలి

మంచిర్యాల జిల్లా గ్రంథాలయం ముందు నిరసన
ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి అభినవ్







ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ గ్రంధాలయం ముందు గ్రూపు-2,3 విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించినారుఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ-మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ.రాష్ట్రంలో గత కొంతకాలంగా గ్రూప్-2,గ్రూప్-3పోస్ట్ లు పెంచాలని గ్రూప్లో పరీక్షను డిసెంబర్ వరకు వాయిదా వేయాలని అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేస్తున్నారు. పోస్టుల సంఖ్య పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం నిర్లక్ష్యం వ్యవహరిస్తారు. పరీక్షల విషయంపై అభ్యర్థుల కోరుకున్న విధంగా ఒక పరిష్కారం చేయాలి. టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో అనుసరించి వ్యతిరేక నిరుద్యోగా,విద్యార్థి వ్యతిరేక విధానాల కారణంగా ఆశించిన మేరకు ఉద్యోగాలు రానందున నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారు. వేసిన నోటిఫికేషన్లు రద్దు, పేపర్ లీకేజీ టిఎస్పిఎస్సి పోటీ పరీక్షల నిర్వహణలో దారుణమైన పరీక్షలు వాయిదాల వాళ్ళ నిరుద్యోగులకు మరింత అన్యాయం జరిగింది.దీనికి తోడు గ్రూపు-2 పరీక్షలు మూడుసార్లు వాయిదా పడటం గత ప్రభుత్వం మాయమాటలతో విడుదల చేస్తున్న ఉద్యోగాల నోటిఫికేషన్ లు రాకపోవడం అభ్యర్థులను మరింత నిరాశపరిచింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వరస నోటిఫికేషన్లు,వివిధ రకాల పోటీ పరీక్షల నడుమ సమయం లేకపోవడం ఇతర పోటీ పరీక్షలు రాయలేక అభ్యర్థులు మరింత మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.డీఎస్సీ రాత పరీక్షలతో పాటు గ్రూపు-2,3పరీక్షలు వెంటవెంటనే ఉన్నఅందున కొంత వెసులుబాటు కల్పిస్తూ డిసెంబర్లో గ్రూప్ 2 రాత పరీక్షను నిర్వహించినందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేయాలని గ్రూప్-2 పోస్టులు 783 నుంచి 2000 లకు పెంచాలి, గ్రూప్-3 పరీక్షలో పోస్టులు 3000లకు పెంచాలని గ్రూపు రాత పరీక్షలు డిసెంబర్ వరకు వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాంఈ కార్యక్రమంలో నస్పూర్ మండల ఉపాధ్యక్షులు అరవింద్ రెడ్డి, గ్రూప్స్ రాసే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు నేస్తం

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై18 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని కొత్తగూడ గ్రామ పరిధిలో కందుకూరు క్లస్టర్ రైతు వేదిక (తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ రైతు నేస్తం) ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కెఎల్ఆర్ , మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ,మండల మాజీ జడ్పిటిసి బొక్క జంగా రెడ్డి గార్లతో కలిసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్ రెడ్డి.అనంతరం మండల %శ% రోడ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో రైతులు ,వ్యవసాయ శాఖ అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి గారూ పోడుసాగుదారులు పండుగ చేసుకోవద్దా?

పోడు సాగు దారులకు రైతు బంధు, రుణమాఫీ ఎందుకివ్వరు ?
పోడు సాగు చేస్తున్న గిరిజన,గిరిజనేతర పేదలకు హక్కు పత్రాలు ఇవ్వాలి.



లివేలాది మందితో భారీ ర్యాలీ, కలెక్టరేట్ ముట్టడి.

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )జులై 18 / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కలెక్టరేట్) పోడు భూములు సాగు చేస్తున్న గిరిజన గిరిజనేతర పేదలందరికీ హక్కు పత్రాలు, రైతు బంధు, రుణమాఫీ ఇవ్వాలని,వలస ఆదివాసులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని అయిలయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గురువారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పోడు భూముల సాగు దారుల సమస్యల పరిష్కారం కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు, ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు, యలమంచిలి వంశీ, నాగేశ్వరరావు ల అద్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులను పండుగ చేసుకోవాలని చెప్పారు,మరి పోడు సాగు దారులకు పండుగ లేదా? వారేం పాపం చేశారని ప్రశ్నించారు, పోడు సాగు దారులకు రైతు బంధు, రుణమాఫీ ఇవ్వాలని డిమాండ్ చేశారు, ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు,పోడు సాగు దారులపై ఫారెస్ట్ అధికారుల వేదింపులు ఆపే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు,వలస ఆదివాసుల కు ఎస్టీ కులం సర్టిఫికెట్లు ఇవ్వాలని, హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు,జిల్లా వ్యాప్తంగా 83,341 మంది 2,97,410 ఎకరాలలో సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేస్తే 21,578 దరఖాస్తులు పెండింగ్ లో పెట్టారని ఆయన విమర్శించారు.గత ప్రభుత్వం పోడు సాగు దారులకు అన్యాయం చేసిందని,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీ ఇచ్చారని ,దాంతో పోడు సాగు దారుల కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు,నేడు సాగులో ఉన్న గిరిజన, గిరిజనేతర పేదలను ఆదునిక పద్దతిలో వ్యవసాయం చేయవద్దని, యంత్రాలు వాడవద్దని ఫారెస్ట్ అధికారులు వేధిస్తున్నారని తెలిపారు, గత అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూముల జోలికి రావద్దని హెచ్చరించారు, వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య లు మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కుల కోసం పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని వారు హెచ్చరించారు,పోరాడి పట్టాలు సాధించుకున్నామని ఆ భూముల అభివృద్ధికి త్రీ ఫేస్ విద్యుత్, సాగునీటి బోర్లు ఐటీడీఏ ద్వారా మంజూరు చేయాలని వారు కోరారు, జిల్లా ఒక్క ఎకరం భూమి కూడా వదులుకోవద్దని వారు తెలిపారు,ధర్నా నిర్వహిస్తున్న ప్రజల వద్దకు జాయింట్ కలెక్టర్ వచ్చి వినతి పత్రం తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, నాయకులు దొడ్డ రవికుమార్, లిక్కి బాలరాజు, భూక్యా రమేష్,, నిమ్మల వెంకన్న, ముదిగొండ రాంబాబు, గడ్డం స్వామి,కొండబోయిన వెంకటేశ్వర్లు,వాంకుడోత్ కోబల్,ఆలేటి కిరణ్, బత్తుల వెంకటేశ్వర్లు, కొమరం కాంతారావు, మచ్చ రామారావు, ఈసం నర్సింహారావు,యాసా నరేష్,జంగిలి వెంకటరత్నం,వినోద, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన



రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దీప మల్లేష్, షాద్ నగర్ ముదిరాజ్ సంఘము నాయకులుప్రజా గొంతుక /జులై 18/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఇటీవలే ఎన్నికైన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజు గారిని,రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దీప మల్లేష్,షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పూలే బొకే మరియు శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్, అధ్యక్షులు అంచరాములు, అందే పైలయ్య, చింతగూడెం అంజయ్య, షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ , కార్యవర్గ సభ్యులు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, వి ట్యాల శ్రీకాంత్ ముదిరాజ్,కేశంపేట మండల్ అధ్యక్షులు శనముని శ్రీశైలం ముదిరాజ్ ,రంగారెడ్డి జిల్లా ఫిషరింగ్ ఉపాధ్యక్షుడు తుమ్మల గోపాల్ ముదిరాజ్ , మంగ మధు ముదిరాజ్ నందిగామ మండల అధ్యక్షుడు మెకం రాజు, కొత్తూరు మండల అధ్యక్షులు రామకృష్ణ ముదిరాజ్, మల్లేష్ పోలేమోని, శీను వి ట్యాల, అజయ్ వర్మ ,వీరితోపాటు పెద్దలు గౌరవ సభ్యులు సురేష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు కార్యక్రమంలో పైలయ్య, విట్యాల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిరంతరం ముదిరాజుల ప్రయోజనాలకు పాటుపడుతున్న ప్రతి ఒక్కరికి ఒక దిక్సూచిగా ప్రతి ఒక్క ముదిరాజు ఎదిగేందుకు మన ఒక వారధిగా నిలబడి సహాయ సహకారాలు అందిద్దామని అన్నారు.ముదిరాజుల ఐక్యతతో ముందుకెళ్ళినప్పుడే భవిష్యత్తు తరాలు దిక్సూచిగా నిలుస్తామని అన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన జ్ఞానేశ్వర్ ని ఘనంగా సన్మానించారు.

## గొర్రెలపై దాడి చేసి గాయపరుస్తున్న వీధి కుక్కలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ తిరుమలగిరి సాగర్ మండలం కొంపెల్లి గ్రామంలో రైతు సత్రసాల రాజయ్య గొర్రెల పై ఊర కుక్కలు దాడి చేసి కరిచినవి మాంసానికి అలవాటుపడి గ్రామం లో 4 వ వార్డు ప్రాంతంలో ఆవు దూడల పైన గొర్రెలు మేకల పైన విధి కుక్కలు వీరంగం చేస్తున్నావి రైతులు కుక్కలను వెళ్లగొట్టడానికి పోతే రైతుల పైకి ఎగబడుతున్నావి రైతులు పొలాల వద్ద ఆవులను పశువులను కట్టివేసే పరిస్థితి ఏర్పడింది దీనిని వెంటనే గ్రామపంచాయతీ వారు అరికట్టాలని రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు ప్రాంత రైతులు కోరుచున్నారు.గ్రామం లో గత కొన్నిరోజులు వివిధ కాలనీల్లో కుక్కలు జనం మీద దాడులకు పాల్పడుతున్నాయి. దీంతో పిల్లలు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది

## రాష్ట్ర ముదిరాజ్ కోపరేటి సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ను మర్యాదపూర్వంగా కలిసిన నీలం మధు ముదిరాజ్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 18

రాష్ట్ర ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ గా నిన్న బాధ్యతలు తీసుకున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి పుష్పగుచ్చం ఇచ్చి ఆయన నివాసంలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 60 లక్షల మంది ముదిరాజ్ లకు ప్రాధాన్యత కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని శరవేగంగా జరుపుతుందన్నారు. ముదిరాజుల సంక్షేమానికి ఎల్లవేళలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి శ్రీనివాస్,మల్లేష్,వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి




కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

కల్వకుర్తి మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రుణమాఫీ మొత్తం రూ30 కోట్లు, కట్ ఆఫ్ తేదీ : 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 వరకు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2 లక్షల రైతు రుణమాఫీ కార్యక్రమంలో ప్రతి ఇంటి ఇంటికి గడపగడపకు చేరవేయండి.ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రైతుల రుణమాఫీకి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతు కుటుంబాలన్నీ రుణ విముక్తిగత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులకు రుణమాఫీ చేస్తాం అని చెప్పి అందరినీ మోసం చేశారు,రుణమాఫీ చేయడంలో గత ప్రభుత్వం విఫలమైంది, అంటున్న రైతన్నలు.గత ఎంపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో తెలంగాణలోని దేవుళ్ళ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని హామీ ఇచ్చారుఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేసి తీరుతున్నాడు. ఈరోజు తెలంగాణ రైతాంగానికి సంక్షేమ పాలన అందించే ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ కులగణన సాధన యాత్ర సభను విజయవంతం చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నరసింహా




సూర్యాపేట: బీసీ కులగణన సాధన యాత్ర సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహా పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఎంజీ రోడ్డు లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్ల మల్ల నర్సింహ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన సూర్యాపేటలో జరిగే బీసీ కుల గణన సాధన సభ కరపత్రాలను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మనదేశంలో కుక్కలకు, నక్కలకు జంతువులకు లెక్కలు ఉన్నాయి కానీ జనాభాలో సగభాగం పైన ఉన్న బీసీలకు లెక్కలు లేవని, బీసీలకు జనాభా ప్రాతిపదికన తమ వాటా రిజర్వేషన్లు మనకు దక్కాలంటే బీసీలంతా ఐక్యతతో ఒకటవ్వాలని అన్నారు. అప్పుడే మన హక్కులను, మనకు రావలసిన 50% రిజర్వేషన్ల వాటాను సాధించుకోవచ్చని అన్నారు. 77 ఏళ్ల స్వాతంత్ర ఈ దేశంలో పాలించిన అన్ని రాజకీయ పార్టీలు బీసీల లెక్క తెలిస్తే మనకు జనాభా దామాషా పద్ధతి ప్రకారం రావలసిన 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వవలసి వస్తదని బీసీల లెక్కలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, బీసీలను ఓట్లు వేసే యంత్రాలు లాగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అటు దేశంలో బీసీ కులాల లెక్కలు లేకపోవడం వలన బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుందని, బీసీలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో వెనుకబడి పోతున్నామని, రాజకీయ ప్రాధాన్యత లేకపోవడం వల్ల రెండు శాతం ఉన్న అగ్రకుల సంపన్నుల చేతిలో అధికారం ఉండడం వల్ల బీసీలను అన్యాయం జరుగుతుందని అన్నారు. బీసీల చేతులు అధికారం లేకపోవడం బీసీలు రోజురోజుకు క్షీణిస్తున్నారని, రాజ్యాంగం ప్రకారం ఎస్సీ,ఎస్టీ కుల గణన జరుగుతున్నది. వారి జనాభా దామాషా ప్రకారం వారికి చట్టసభల్లో, విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు జరుగుచున్నవి. ఆదే పద్ధతిలో బీసీ కులగననను కూడా చేయాలని 1950 నుంచి డిమాండ్ చేస్తూనే ఉన్నామని. అయినా పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని గతంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 35% రిజర్వేషన్లు ఉంటే పోయిన స్థానిక సంస్థ ఎన్నికల్లో పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు చట్టబద్ధ%శీ%గా ఉన్న 27% రిజర్వేషన్లను కూడా ఇవ్వకుండా సర్పంచుల, ఎంపీటీసీల, జెడ్పిటిసిల ఎన్నికల్లో 18 శాతం తగ్గించి ఇచ్చి బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, 2023లోజరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు నెలల లోపు 42 శాతం స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్లు ఇస్తానని బీ సి కుల గణన చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే బీసీ కుల గణన చేపట్టి కులగనన చేసిన తర్వాతనే బీసీలకు రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను నెరవేర్చుకోవడానికి బీసీలను రాష్ట్ర వ్యాప్తంగా చైతన్యపరిచి ఏకం చేయడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈనెల 14వ తేదీన కామారెడ్డిలో కుల గణన సాధన యాత్రను ప్రారంభించి అన్ని జిల్లాలు తిరుగుకుంటూ మన సూర్యాపేటకు ఈనెల 20వ తేదీన ఉదయం 11 గంటలకు చేరుకుంటుందని ఆరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్లో సభను నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా బీసీ కుల సంఘ నాయకులు, అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు విద్యార్థిని విద్యార్థులు,మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ ఐక్యతను చాటి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు భూపతి నారాయణ గౌడ్, అక్కెనపల్లి జానయ్య, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లు నిద్ర సంపత్ నాయుడు, బైరు విజయకృష్ణ, కందాల భాస్కర్, యలగన%శీ%దుల సుదర్శన్,తస్నీరు వాసుదేవ్, పేరూరి రమణ, దాసరి వెంకన్న యాదవ్, పల్స సైదులు, కీర్తి వెంకటేశ్వర్లు,బంటు నాగేందర్, జక్కుల రామచందర్ యాదవ్, గంగాధర,జానకిరాములు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు కిష్టయ్య కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించిన నీలం మధు

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 18



గట్టు పంచాయతీనీ రాజకీయ లబ్ధికి వాడుకోవడం సిగ్గు చేటుహరీష్ రావు నీ దుర్మార్గపు కుట్రలు పనికి రావుఅబద్ధపు ప్రచారాన్ని ఇకనైనా ఆపుమీ ప్రభుత్వ హయాంలో రైతుల్ని గోస పెట్టారు ప్రాజెక్టు ల పేరుతో రైతుల ఉసురు తీశారు రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం రైతు శ్రేయస్సు కొరకు సీఎం రేవంత్ పని చేస్తున్నాడు ప్రజా ప్రభుత్వంలో ఒకే విడతలో రైతు రుణమాఫీ కిష్టయ్య కుటుంబానికి అండగా ఉంటాం అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం నీలం మధు ముదిరాజ్ నిమ్స్ లో రైతు కిష్టయ్య కు పరామర్శ తక్షణ సహాయం కింద లక్ష ఆర్థిక సహాయం ఇద్దరు రైతుల మధ్య గట్టు పంచాయతీని రాజకీయాల అభివృద్ధికి వాడుకోవడం సిగ్గుచేటని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గజ్వేల్ కు చెందిన రైతు కిష్టయ్యను గురువారం కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తో కలిసి పరామర్శించారు.భూమి పంచాయతీలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన కిష్టయ్యకు మెరుగైన వైద్య సహాయం అందించాలని డాక్టర్లకు సూచించారు. తక్షణ సహాయం కింద లక్ష 1,00,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.అనంతరం నీలం మధు మీడియాతో మాట్లాడుతూ ఇద్దరు రైతుల మధ్య ఉన్న చిన్న భూపంచాయతీని అదునుగా చేసుకొని మాజీ మంత్రి హరీష్ రావు రాజకీయ లబ్ధికి వాడుకుంటున్నాడని ధ్వజమెత్తారు. గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం దమ్మక్కపల్లి కి చెందిన రైతు కిష్టయ్యకు పక్కన రైతు తో గట్టు పంచాయతీ ఉండడంతో సర్వే నిర్వహించారని, అయితే పక్క రైతు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సర్వేలో తనకు అన్యాయం జరిగిందని రైతు కిష్టయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడడం బాధాకరమన్నారు. అయితే ఈ విషయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు రాజకీయ లబ్ధికి వాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేసి కుట్ర చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. రైతు ప్రాణాపాయ స్థితిలో ఉంటే రాజకీయల పొందడానికి ప్రయత్నం చేయడం సరికాదని, ఇకనైనా ఈ దుర్మార్గపు కుట్రలు మానుకోవాలని హితవు పలికారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో గజ్వేల్ నియోజకవర్గం లో ఎంతమంది రైతుల ఉసురు పోసుకున్నారో ఇక్కడి ప్రజలకు తెలుసన్నారు. మీరు పెట్టే గోసలు భరించలేక చితి పేర్చుకొని మంటల్లో రైతు సజీవ దహనం ఘటనను మాజీ మంత్రి గుర్తు తెచ్చుకోవాలన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ ని తిరస్కరించిన మాజీ మంత్రి హరీష్ రావుకు జ్ఞానోదయం కలగకపోవడం విడ్డూరమన్నారు. ఇకనైనా అబద్ధపు ప్రచారాలు ఆపకపోతే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నామరూపాలు లేకుండా గల్లంతు చేస్తారని తేల్చి చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని వివరించారు. రైతులు అప్పుల ఊబి నుంచి బయటపడేందుకు ఒకే విడతలు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. నిరంతరం రైతు సంక్షేమమే ఎజెండాగా పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కిష్టయ్యకు అన్ని విధాలుగా అండగా నిలబడుతుందన్నారు. భూ పంచాయతీకి సంబంధించి అధికారులతో మాట్లాడి సర్వే నిర్వహించి కిష్టయ్యకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఇకనైనా మాజీ మంత్రి హరీష్ రావు అబద్ధపు ప్రగల్భాలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు లింగా రావు, రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, సమీర్, మతిన్, తదితరులు పాల్గొన్నారు

# పరిమితి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

నిన్న అనగా తేదీ. 17.07.2024 రాత్రి 09:45 గంటల సమయంలో మాడ్గుల్ పోలీస్ స్టేషన్ పెట్రోలింగ్ సిబ్బంది ఇర్విన్ గ్రామం లో అనుమానాస్పదంగా వచ్చిన ట్రాక్టర్ ను ఆపి, ట్రాక్టర్ ను చెక్ చేయగా ట్రాక్టర్ నెంబర్ %ూ05జుఔ%2215 మరియు ట్రాలీ నెంబర్ లేదు, ఎటువంటి పరిమితులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అట్టి ట్రాక్టర్ డ్రైవరు ఇర్విన్ గ్రామానికి చెందిన మాదాసు అనిల్ తండ్రి: యాదయ్య ను విచారించగ, అతను ట్రాక్టర్ ఓనర్ అయిన ఇర్విన్ గ్రామానికి చెందిన బాతుక కొండల్ చెప్పడం వల్లనే అట్టి ఇసుకను ఎటువంటి పరిమితులు లేకపోయినా కూడా ఇర్విన్ వాగు నుండి దొంగతనంగా తరలిస్తున్నానని చెప్పటంతో పోలీస్ వారు అట్టి ట్రాక్టర్ ను మరియు ట్రాలీలను సీజ్ చేసి, అట్టి ట్రాక్టర్ డ్రైవరు మరియు ఔనర్ లపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిఐ నాగరాజు గౌడ్.

# జీవో నెంబర్ 20ని ఉపసంహరించుకోవాలి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవోను విడుదల చేసి జీవో నెంబర్ 10 ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఈఎస్ఐ. పీఎఫ్,విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని శుక్రవారం జరగబోయే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ గురువారం షాపూర్ నగర్ ఆఫీసులో జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఏళ్ల తరబడి పనిచేసిన అత్యంత తక్కువ వేతనాలు చెల్లిస్తూ 65 సంవత్సరాలు పైబడిన అంగన్వాడి టీచర్లను ఆయాలను ఉత్త చేతులతోటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏమి చెల్లించకుండా 2024 జులై 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి టీచర్లకు ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని ఆసరా పెన్షన్లు కాకుండా అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు 10 వేల మంది పనిచేస్తున్నారని అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని జీవో నెంబర్ 10ని ఉపసంహరించుకోవాలనీ 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారన్నారు. ఈసమ్మె సందర్భంగా గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను కొత్తగా ఎన్నికైన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వివిధ సందర్భాలలో వినతి పత్రాల ద్వారా ఆందోళనల ద్వారా తెలియజేయడం జరిగిందని అయినా అంగన్వాడిల సమస్యలను పరిగణలోకి తీసుకోక పోవడం అన్యాయమని పైగా రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ మనోభావాలకు వ్యతిరేకంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవో రాకముందే రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా అతి తక్కువ డబ్బులు చెల్లించి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ను జులై తర్వాత ఇంటికి పంపించాలనె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. గతంలో %దీ=ూ% ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 10 వ్యతిరేకిస్తూ 24 రోజులు సమ్మె సమ్మె చేస్తే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులు వ్యతిరేకించిన పాత జి.ఓ . నెంబర్. 10 నీ అమలు చేయాలని చూడటం అన్యాయం.పాత జి.ఓ.నెంబర్.10 ని అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏప్రిల్ మొదటి వారంలో సర్క్యులర్ ను జారీ చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ ఏప్రిల్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు పోరాటాలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం జూన్ 7 న ఐసిడిఎస్ డైరెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు పెద్ద సంఖ్యలో అంగన్వాడీ ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ డైరెక్టర్ తో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఐసిడిఎస్ డైరెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కోరుకుంటున్న విధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని వీ ఆర్ ఎస్ సౌకర్యం కల్పించాలని అంగన్ వాడీ ఉద్యోగులకు సానుకూలంగా ప్రభుత్వానికి ఫైల్ పెడతామని ఐసీడీఎస్ డైరెక్టర్ హామీ ఇచ్చారు. జూన్ 17న ఐసిడిఎస్ మంత్రి సీతక్కకు అంగన్వాడి యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కలిసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని వినతిపత్రం అందజేసిన సందర్భంలో మంత్రి మాట్లాడుతూ టీచర్స్ కు 2 లక్షలు, హెల్పర్స్ కు 1 లక్ష పెంచుతూ సంతకం చేశానని మంత్రి తెలియజేశారన్నారు. ఐసిడిఎస్ రాష్ట్ర అధికారులతో పాటు మంత్రి కూడా సానుకూలంగా స్పందించడంతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెరుగుతాయని, విఆర్ఎస్ సౌకర్యం వస్తుందని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ , హెల్పర్స్ ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు ఇలాంటి సందర్భంలో మళ్లీ పాత జి.ఓ . నెంబర్. 10 ప్రకారం అతి తక్కువ డబ్బులు చెల్లించి జూలై 24 తర్వాత ఇంటికి పంపిస్తామని నిర్ణయం చేయడం అంటే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ ,హెల్పర్స్ ను మోసం చేయడం తప్ప మరొకటి కాదు. అంగన్వాడి హక్కుల సాధనకై రేపు జరిగేచలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఈ దేవదానం కరుణాకర్ స్వాతి పాల్గొన్నారు.

# గుర్రంపోడు మండలంలో పిఆర్టియు టీఎస్ సభ్యత్వ నమోదు ..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు లో భాగంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం గుర్రంపోడు మండలం లో సభ్యత్వ నమోదు ప్రారంభించారుమండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రవణ్ కుమార్ మొదటి సభ్యత్వాన్ని మండలానికి కొత్తగా బదిలీపై వచ్చిన కిరణ్ కుమార్( దేవరకొండ మండల మాజీ అధ్యక్షుడు), తిరుమల రావు(పిఎ పల్లి మండల మాజీ ప్రధాన కార్యదర్శి )లకు అందజేయడం జరిగిందిఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సమస్యల సాధనలో %ూ=ుఖ ూ% ముందుంటది అని తెలిపారు..%ూ=ుఖ% సంఘం కృషి వలననే బదిలీలు , ప్రమోషన్లు సాధ్యం అయ్యాయి అని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సమస్యలను కూడా త్వరలోనే సంఘం పరిష్కరిస్తుంది అని తెలిపారుఈ కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాశం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బోయినపల్లి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నామిని శ్రీనివాస్, జిల్లా నాయకుడు గౌస్, రాష్ట్ర కార్యదర్శిభీషణ్ కుమార్, సీనియర్ నాయకులు కృష్ణయ్య, త్రివేణి , శ్యామల లు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలి...

సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకురి సుదర్శన్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పెద్దపల్లి సర్కిల్ పరిధిలో వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకురి సుదర్శన్ తెలిపారు. బట్టలు ఆరవేసే జి.ఐ దండెము వైర్ల పై నుండి విద్యుత్ వైర్లు వెల్లడం వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని కోరారు . అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెం లకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. తరచుగా విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలుగుతుందని ఇవి ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం , అవగాహన లోపం వలన విద్యుత్ వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు,మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు,ఎర్తింగ్ పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు . విద్యుత్ ప్రమాదాల నివారణకు అనుసరించవలసిన సూచనలు.ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవసాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు .రైతులు, వినియోగదారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. చాల మంది యాజమానులు పశువులను మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు, వర్షాకాలంలో తడిగా స్థంబాలు ఉండటం చేత ప్రమాదాలు జరిగే ఆవకాశం ఉంది కనుక జాగ్రత్త వహించలని అన్నారు .ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు మరియు సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి.ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం.వ్యవసాయ పంపుసెట్లకు ఫేజ్ కన్వర్టర్ వాడుట నిషేధము మరియు శిక్షార్హులు. మోటారు మరియు పంపుసెట్లకు ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే స్వంతంగా సరిచేద్దామని ప్రయత్నిస్తే ప్రాణనష్టం,హాని జరగవచ్చు. మోటారు రిపేరు తెలిసిన వారిచేతనే రిపేర్లు చేయించండి వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో అతుకులు జాయింట్స్ లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించండి కరెంటు లైన్ల క్రింద పందిరిలు టెంట్ వేసి ప్రమాదాలకు గురవుతున్నారు. పందిరిలు వేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోగలరు.చేపల వేటకు విద్యుత్ తీగలను అమర్చి చేపలను పట్టడం వలన షాక్ గురై చనిపోతున్నారు ఇలా చేయడం చాలా ప్రమాదకరం ఎవరు ఇలా చేయకండి. చేపలు పట్టడానికి విద్యుత్ తీగలు వాడరాదు.చట్ట విరుద్ధం బోరు వేయుచున్నప్పుడు మరియు బోరు పైపులను తీసినప్పుడు పైన విద్యుత్ వైర్లు తాకి కొందరు చనిపోతున్నారు. దయచేసి బోర్లు వేయుచున్నప్పుడు పైన విద్యుత్తు వైర్లు ఉన్నాయో లేదో ఒకసారి చూసుకొని జాగ్రత్తగా బోర్లు వేయాలని కోరుచున్నాము జెండా ఎగుర వేయునప్పుడు ఆ జెండా పైపులు రోడ్డు పై వైర్లకు తాకకుండా జాగ్రత్త వహిం చవలయునువరి కోతల సమయంలో హార్వెస్టర్ల పైకి వెళ్ళినప్పుడు విద్యుత్ తీగలకు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయి జాగ్రత్త వహించండి.వ్యవసాయ మోటార్లకు విద్యుత్తు వైర్లు నేల పై నుండి తీసుకువెళ్ళుతున్నారు. బాటసారులు ఆ వైర్లు చూడకుండా వెళ్ళుతు విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారు. నేల పై నుంచి విద్యుత్ వైర్లు వేయకూడదు.సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది. కొన్ని చోట్ల జంతువుల నుండి పంట రక్షణ కొరకు విద్యుత్తు ఫెన్సింగ్ వేస్తున్నారు. ఇది చట్ట రిత్య నేరం, మరియు పంట చుట్టు విద్యుత్తు ఫెన్సింగ్ ఉన్నచోట జాగ్రత్త చాలా అవసరం అటు వైపు వెళ్ళకుండ జాగ్రత్త వహించాలి. పాలాలకు విద్యుత్ కంచెలు వేయరాదు వర్షాలు కురిసినప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాల స్టేవైరు,సపోర్టు వైరును మరియు తడిచిన విద్యుత్ ఉపకరణాలను తాకరాదు.తెగిపడిన,వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు మరియు గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి తెలియచేయగలరు.ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని కర్ర, ప్లాస్టిక్ లాంటి వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్,సెక్షన్ ఆఫీసర్ ను సంప్రదించి వారి సేవలను పొందండి. మీ నెలవారీ కరెంట్ బిల్లులో ముద్రించిన ఏఈ ఫోన్ నెంబర్ ముద్రించి ఉంటుంది . ఆ నెంబర్ ను సంప్రదించి సేవలు పొందవచ్చు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## గంజాయి మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమం




మత్తు పదార్థాలు వాడటం వల్ల సర్వం కోల్పోతాం. సీఐ రమేష్ కుమార్
విద్యార్థులు పోలీస్ సేవలను ఉపయోగించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) జూలై 18 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పాలిటెక్నిక్ కాలేజీలో గంజాయి మత్తుమందుల పై విద్యార్థి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని టూ టౌన్ పోలీస్ ఎస్ హెచ్ ఓ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలై ఎంతో మంది యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని. చెడు వ్యసనాల వల్ల కలిగే నష్టాలను కొత్తగూడెం 2టౌన్ పోలీసులు వివరించారు. ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్టు సమాచారం ఉంటే మాకు తెలియజేయాలని మీ పేర్లు గోప్యంగా ఉంచబడతాయని యువత కు తెలియజేశారు.యువకులు, విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మత్తు పానీయాలు అలవాటు చేసుకుంటే ఏ విధంగా తమ జీవితాలను నాశనం అయిపోతున్నాయో వివరించడం జరిగింది.గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వినియోగిస్తే ఆరోగ్యం దెబ్బతిని, మతిస్థిమితం కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. నేరాలు చేసే అవకాశం ఉందని.చదువు మానేసి మత్తు పదార్థాలకు అలవాటు పడి కొందరు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని సీఐ రమేష్ కుమార్ తెలిపారు. బానిసలైన వారు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కొత్త జీవితాన్ని ప్రారంభించాలని కోరారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి కొడుకులు బిడ్డలను ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సంపాదించుకోవాలని కష్టమైన నష్టమైన భరిస్తూ మిమ్మలను చదివిస్తున్నారని గంజాయి మత్తుపదార్థాలకు అలవాటు పడవద్దని అందరం చేయి చేయి కలిపి గంజాయిని మత్తు పదార్థాలని నిర్మూలిద్దామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాలిటెక్నిక్ సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్ శాసనసభ్యులు

ప్రజా గొంతుక జూలై 18 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొం




నియోజకవర్గం ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల కోసం అమలు చేసిన లక్ష రుణమాఫీ రైతులు నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్ రైతులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రైతుల భారం తగ్గించే విధంగా రుణమాఫీ ప్రక్రియని మొదలు పెట్టారని అలాగే ఆగస్టు 15 లోపు మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన అదనపు కలెక్టర్



వనపర్తి: ప్రజా గొంతుక

వనపర్తి మండల కేంద్రంలోని మీరాసిపల్లి సాయమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె స్మారకార్థం గ్రూప్ 1,2,3 ప్రిపరేషన్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఆమె కుమారులు, కుమార్తెలు, కోడళ్ళు మనవళ్ళు వాగ్దేవి కళాశాల తరపున పంపిణీ. ముఖ్య అతిథి గా హాజరైన అదనపు కలెక్టర్ నగేష్ ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలో వాగ్దేవి కాలేజ్ చైర్మన్ పద్మారాణి తల్లి గారైన మిరాసీపల్లి సాయమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు, విద్యార్థినిలకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. అంతకుముందు సాయమ్మ బుచ్చన్న విగ్రహాల కు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత ఏర్పాటుచేసిన స్టేజ్ దగ్గర జ్యోతి వెలిగించి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ బుచ్చన్న కుమారులు రాముల యాదవ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాసులు, సతీష్ యాదవ్, విజయ్ కుమార్, కుమార్తెలు జానకమ్మ, కళాశాల చైర్మన్ పద్మ, లక్ష్మి, కోడళ్ళు సంయుక్త, భాగ్యమ్మ, రాణి,రాధ,సృజన వెంకటేష్,మన్యం, సత్వష్ట, ప్రహంజ్, సాయి శ్రేష్ఠ, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ పనులను పరిశీలించిన ఎంపీడీవో ఎండి నిరంజన్ వలి

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూరు ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలో వన మహోత్సవ కార్యక్రమానికి సరైన స్థలం ఎంపిక చేశారు అనంతరం కమ్యూనిటీ ప్లాంటేషన్ లో మొక్కలు నాటడానికి డబుల్ బెడ్ రూమ్ ల దగ్గర స్థలాన్ని ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎండి నిరంజన్ వలి, ఏపీవో బొడిగె రమేష్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు దంతూరి శ్రీశైలం గౌడ్, జమాండ్ల . యాదిరెడ్డి ,పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది సుదర్శన్ కిష్టయ్య ఉపాధి కూలీలు ఉన్నారు.



## మాట ఇచ్చినం.... నిలబెట్టుకున్నాం



రుణ మాఫీ చరిత్రాత్మక నిర్ణయం రైతు పక్షపాతి దుద్దిల్ల శ్రీధర్ బాబు
ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 18

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగుతుంది:- శ్రీను బాబు మంథని చౌరస్తాలో మంథని మండల మరియు టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా రైతులందరితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు,పాలాభిషేకం చేయడం జరిగింది. బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని పాలాభిషేకం చేయడం జరిగింది శ్రీను బాబు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ప్రస్తుత ఐటీ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు,తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రస్తుత రాష్ట్ర సిఎం.పిసిసి అధ్యక్షులుగా శ్రీ రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభ లో రాహుల్ గాంధీ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు.మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు గౌరవ శ్రీధర్ బాబు మరియు తుమ్మల నాగేశ్వరరావు గురువారం రోజు నాలుగు గంటలకు... మొదటగా లక్ష రూపాయలు వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు.. భారతదేశంలోనే ఒకే సారి రుణమాఫీ చేయడం, ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని, ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు.రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆనాడు మేనిఫెస్టో చైర్మన్గా శ్రీధర్ బాబు ఉండి రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా మేనిఫెస్టోలో రెండు లక్షల వరకు రుణమాఫీ అంశాన్ని పొందుపరచారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న కూడా ఇచ్చిన మాట కోసం రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం అని రైతులు మా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు.రైతే రాజు చేయలనిదే మా లక్ష్యం అని అన్నారు....రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తామని అన్నారు. ఈ ప్రాంత రైతులందరి తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు...



## కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ







ప్రజా గొంతుక న్యూస్/ కాల్వ శ్రీరాం పూర్

బాధితులకు పోలీస్ అండగా ఉంటూ, సత్వర న్యాయం చేస్తామనే నమ్మకం, భరోసా కలిగించాలి: రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్.గురువారం రోజున కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను చేరుకున్న రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో విసబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని ఆదేశాలు జారి చేశారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి , కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ ఓంకార్ యాదవ్ లు ఉన్నారు.

## జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్ ఘనంగా పుట్టినరోజు వేడుకలో ముఖ్యఅతిథిగా ఎన్విటి పాల్గొన్నారు



ప్రజా గొంతుక జూలై 18 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర చందు నాయక్ ఘనంగా పుట్టినరోజు స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి నక్క వెంకటేష్ యాదయ్య మల్లేష్ లాయర్లు మరియు వృధా ఆశ్రమం అధ్యక్షురాలు సంధ్య ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు వృధా ఆశ్రమంలో జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ.. మా ఇంట్లో మా అమ్మ నాన్న నా ఫ్యామిలీ తర్వాత మొదటిగా వృధా ఆశ్రమం లో వెళ్లి అక్కడ ఉండే అమ్మల ఆశీర్వాదం తీసుకొని వాళ్ళ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నందుకు ఎంత సంతోషంగా ఉంది నా వంతుగా అమ్మలకు దుప్పట్లు పండ్లు మంచి భోజనం కల్పిస్తూ వాళ్ల దీవెనలు పొందినందుకు ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు ప్రతి పుట్టినరోజు ఇక్కడ అమ్మ వాళ్ళ దగ్గరనే జరుపుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శివ ఎల్లేష్ తదితరులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు



## నెక్కొండ రైతు వేదికలో రైతులతో సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ మొదటి విడతలో లక్షలోపు రైతుల కుటుంబాలకు నేరుగా రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ముఖాముఖి కార్యక్రమాన్ని నెక్కొండ రైతు వేదికలో నిర్వహించిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండలంలో ఒక లక్ష లోపు 2649 మంది రైతులకు మొదటి విడతలో రుణమాఫీ చేసిన ప్రభుత్వం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులతో రైతు వేదికలో సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంట దామోదర్ రెడ్డి, డైరెక్టర్లు , ప్రజా ప్రతినిధులు , రైతులు పాల్గొన్నారు



## రైతు సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం...



– రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయం నుంచి శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రి వర్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని పలు రైతుల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీడ్ బ్యాక్ స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ,, తాము అధికారంలోకి వచ్చిన 8 నెలల లోపు 2 లక్షల రూపాయలను ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తున్నామని, రెండవ విడతలో లక్షన్నర వరకు, మూడవ విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ పథకం వర్తింపజేస్తామని, రేషన్ కార్డు రుణమాఫీ పథకానికి ప్రామాణికం కాదని, 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ ను అసలు వడ్డీ కలిపి ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింప చేస్తామని సీఎం పేర్కొన్నారు. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి సి.జగన్మోహన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పై రైతన్నల సంబరాలు...



మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం హరిపురం గ్రామంలోని వ్యవసాయ పొలలో నేడు లక్ష రూపాయల వరకు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,ఎంపీ గడ్డం వంశీకృష్ణ మరియు పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఫోటోలకు పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని కొనియాడారుదేశానికి అన్నం పెట్టే రైతున్న అప్పుల ఊబి నుండి ఆశల సాగు క్షేత్రం వైపు నడిపించే ఒక బహత్తర సాహసం రైతు రుణమాఫీ పథకం అని అన్నారు ఈ ప్రాంత రైతన్నల కష్టాలు తీర్చడానికి అహర్నిశలు శ్రమిస్తున్న పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ని రైతుల అందరం గుండెల్లో పెట్టి చూసుకుంటామని అన్నారురైతుల కలలో ఆనందాన్ని నింపిన ఈ ప్రభుత్వానికి రైతుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తేలిపారు.భారీ వర్షం సైతం లెక్క చేయకుండా రైతులు సంబరాలు చేసుకొని ఒకరికొకరు సీట్లు తినిపించుకున్నారు..ఈ కార్యక్రమంలో రైతులు ఎడవెల్లి విజయపాల్ రెడ్డి చింతి రెడ్డి విజేందర్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్,అమ్ముల బిక్షపతి,గుండేటి అశోక్. గుండేటి సదయ్య,గాజుల ఉపేందర్,బండి ప్రభకర్,గుండేటి వీరయ్య,ఈద కొమురయ్య,అటపెల్లి శంకరయ్య,బొమ్మ ఐలయ్య, ఈద ఓదెలు.తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మాట అంగన్వాడి బాట



ప్రజా గొంతుక న్యూస్ /యాదాద్రి (ఆత్మకూర్ ఎం)

ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్లలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమలో భాగంగా విద్యార్థులు తల్లిదంబ్రులుతో కలిసి ర్యాలీ నిర్వహించిన అనంతరం సిడిపిఓ జోష్ణ మేడం గారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నిండిన పిల్లలని అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని గ్రామ ప్రజలకు తెలిపారు అంగన్వాడి సెంటర్లలో నర్సరీ తరగతులను నిర్వహించడం జరుగుతుంది తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రవేటు పాఠశాల కాకుండా అంగన్వాడి సెంటర్లకు పంపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి మేడం అంగన్వాడి సెంటర్ల టీచర్లు మాధవి అండాలు ఆయాలు ఆశ వర్కర్లు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ప్రభుత్వం

ప్రజాగొంతుక న్యూస్// భీమాదేవరపల్లి

భీమదేరపల్లి మండలం ముల్కలో గ్రామంలో రైతుల రుణమాఫీ సంబరాలు

తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినా మాట ప్రకారం రైతు రుణమాఫీ సంబురాలు మొదటి దశలో లక్ష రూపాయల నగదు రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా. ఈ శుభ సందర్భంగా ఈ రోజు భీమదేవరపల్లి మండల కేంద్రంలోని మూలుకనూర్ అంబేత్కర్ చౌరస్తా వద్ద ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు.మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి పాలబిషేకం చేసి బాణసంచ ను కాల్చడం జరిగింది మరియు రైతు వేదిక వద్ద ఉత్సవ కార్యక్రమంలో సిఎం గారి తో వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ అధికారులు పోలీస్ అధికారులు రైతులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొనడం జరిగింది . మరి ముఖ్యంగా రైతు రుణమాఫీ లబ్ధిదారులు మరియు అర్హులైన రైతులందరూ ఈ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.లి



# మంత్రుల పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**





**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**

జూలై 19న జిల్లాలోని ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో జరుగనున్న మంత్రుల పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండలంలోని కొలనూరు, కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి, కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలో మంత్రుల పర్యటన సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, డీసీపీ ఎం.చేతనతో కలిసి పరిశీలించారు. ఓదెల - కొలనూరు రోడ్డు మార్గం, ఓదెలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెద్దరాతుపల్లి గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రదేశం, రెడ్డి గార్డెన్స్ ను కలెక్టర్ పరిశీలించారు. పెద్దపెల్లి జిల్లాలో జూలై 19న శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో కూడిన మంత్రుల బృందం పర్యటించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు.ఉదయం హెలికాప్టర్ ద్వారా మంత్రుల బృందం పెద్దపల్లి లోని ఓదెల మండలం కొల నూరు గ్రామానికి చేరుకుంటారని, ఓదెల కొలనూరు మధ్య నిర్మించిన రోడ్డును, కొలనురు గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రుల బృందం ప్రారంభిస్తుందని తెలిపారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పెద్దరాతుపల్లి గ్రామంలో నిర్మించతల పెట్టిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులకు మంత్రుల బృందం శంకుస్థాపన చేస్తుందని, రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో మంత్రుల బృందం భేటి జరుగుతుందని అన్నారు. అనంతరం మంత్రుల బృందం రైతు భరోసా సమావేశానికి హాజరయ్యేందు కు కరీంనగర్ బయలుదేరి వెళతారని పేర్కొన్నారు. జిల్లాలో మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం రైతు రుణ మాఫీ 2024 నిధుల విడుదల

## సిఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం

**ప్రజా గొంతుక న్యూస్ /యాదాద్రి (ఆత్మకూర్ ఎం)**

ఆత్మకూరు ఎం: మండల కేంద్రం రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు రుణ మాఫీ 2024 నిధుల విడుదల సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు అన్నదాతలు

అనంతరం రైతు వేదిక ముందు సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన రైతులు





# ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

వనపర్తి: ప్రజా గొంతుక

రెండు రోజుల్లో గుడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల గుడిపల్లి రిజర్వాయర్ సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి ఎకరా సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని.. మరో రెండు రోజుల్లో గుడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు గురువారం ఆయన గుడిపల్లి రిజర్వాయర్ ను సందర్శించి పరిశీలించారు ఇప్పటికే ఆల్మట్టి, నారాయణపూర్ గేట్లు ఎత్తడంతో జూరాల ప్రాజెక్టుకు నీటి తాకిడి భారీగా పెరిగిందని నేడో రేపో జూరాల గేట్లు ఎత్తిన అనంతరం గుడిపల్లి నుంచి సాగునీరు విడుదల అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు సాగునీటిపరంగా అన్నదాతలు ఎవరు అధైర్య పడొద్దని అవసరమైతే సొంత నిధులతో కెనాలకు మరమ్మత్తు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా గుడిపల్లి రిజర్వాయర్ వద్ద ఉన్న సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తయారుచేసి ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు ఈకార్యక్రమంలో రేవల్లి మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు మాజీ ఎంపీపీ సత్యశీలా రెడ్డి నాయకులు జయపాల్ రెడ్డి, అచ్యుత రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## యువతి యువకులను ఆలోచింపజేస్తున్న చిన్నారుల సేవా కార్యక్రమాలు.

**ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్**



పెళ్ళిరోజు వేడుకలు , పుట్టినరోజు వేడుకలు వద్దు ఆ డబ్బులతో నిరుపేదలకు సహాయం చేయమంటున్న చిన్నారులు.

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన పొలపల్లి సంపత్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ వలన నడవడానికి ఇబ్బంది బాధపడుతున్న విషయం టీవీ , పేపర్లో లలో చూసి చలించిపోయారు ఆ చిన్నారులు.

సుల్తానాబాద్ మున్సిపాలిటీ ద్వారాకనగర్ లో నివాసముంటున్న ఏగోలపు సదయ్య గౌడ్ కూతురు జ్యోషిక వయస్సు17,కౌశిక్ వయస్సు 16 చిన్నారులు గురువారం రోజున గోపరపల్లి గ్రామంలో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన పొలపల్లి బుచ్చిరెడ్డి - కీ"శే" జయమ్మ ల కుమారుడు సంపత్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ వలన నడవడానికి కష్టంగా ఉన్నట్లు తెలుసుకున్న చిన్నారులు దాత అల్లె%శీ%కి ఆనందం దంపతుల సహాయంతొ వీల్ చైర్ అందించారు. చిన్నారులు ఏగోలపు జ్యోషిక, కౌశిక్ లు మాట్లాడుతూ, మేము గత నాలుగు సంవత్సరాలుగా పుట్టినరోజు వేడుకలు వద్దని,అలాగే డిసెంబర్31 వేడుకలు వద్దని చేస్తున్న కార్యక్రమాలు చూసిన సుల్తానాబాద్ పట్టణ వాస్తవ్యులు అల్లె%శీ%కి ఆనందం-సావిత్రి పెళ్ళిరోజూ సందర్భంగా మా కార్యక్రమానికి స్పందించి పొలపల్లి సంపత్ రెడ్డి కి విల్ ఛైర్ మా ద్వారా అందజేయడం జరిగింది.పెద్దవారికీ యువతకు మేము ఛాలెంజ్ చేస్తున్నాము. మా ఛాలెంజ్ స్వీకరించమని పెళ్ళిరోజు వేడుకలు, పుట్టినరోజు వేడుకలు,డిసెంబర్31 వేడుకలు వద్దని మీరు ఆ వేడుకల కోసం ఖర్చు పెట్టె డబ్బులను నిరుపేద కుటుంబాలకు సహాయం చేయాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏగోలపు సదయ్య గౌడ్, మార్క శ్రీనివాస్ గౌడ్,తోట ఐలయ్య గౌడ్,మేకల రవీందర్ రెడ్డి,కాసవేని చేరాలు, నరేష్,ఆసరి చేరాలు,దొంగల రవి,చిరుకుంట్ల కుమార్, జంగ ప్రభాకర్ రెడ్డి, గను, తదితరులు పాల్గొన్నారు

## బీసీల దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలి

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.భిక్షపతి గౌడ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



కులజనగణన చేపడుతామని చెపుతున్న రాష్ట్ర ప్రభుత్వం బిసిల దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి భిక్షపతి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పున్నం విష్ణు జన్మదినం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో కుడకుడలోని అన్నపూర్ణ అనాధ, వృద్ధాశ్రమంలోని నిరాశ్రయులకు ఆయన పండ్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు.అనంతరం పుట్టినరోజు జరుపుకున్న విష్ణు మాట్లాడుతూ అనాథలను తనకు తోచిన రీతిలో కడుపునిండా భోజనం వడ్డి%శీ%చాలనే ఉద్దేశ్యంతో వారి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకొని కేక్ కట్ చేయడం ఆనందంగా ఉందన్నారు. అంతేకాక బిసిల వాటా ప్రకారం 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అటువంటప్పుడే బీసీల అభ్యున్నతి సాకారమవుతుందని చెప్పారు. అందుకోసం బీసీ నాయకులంతా సంఘాలు వేరైనా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో అనాదాశ్రమ నిర్వాహకురాలు వనజ దంపతులు, కుషలవ, రాజు,తండు శ్రీను,సందీప్,ప్రవీణ్, రాము,కృష్ణ,శివ,యశ్వంత్,మహేష్ తదితరులు ఉన్నారు.

## కుక్కల దాడి..పలువురు బల్దియా సిబ్బందిపై విరుచుకుపడ్డ పిచ్చికుక్క..

**తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలు..**

**వీధి కుక్కలు పట్టేందుకు ప్రత్యేక బృందాలు -**

**మున్సిపల్ చైర్పర్సన్ గందే రాధిక శ్రీనివాస్.**



ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

హుజురాబాద్ పట్టణంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు రెండవ రోజు కొనసాగాయి. నిన్న బుధవారం జమ్మికుంట వైపు నుండి వచ్చిన ఒక వెర్రి కుక్క హుజురాబాద్ పట్టణంలో సుమారు 30 మందిని కరిచి తీవ్రంగా గాయపరిచిన విషయం విధితమే. అదే కుక్క బోర్నపల్లి మీదుగా సైదాపూర్ మండలం చింతలపల్లికి వెళ్లి మళ్లీ గురువారం ఎలా వచ్చిందో తెలియదు హుజురాబాద్ కు చేరుకొని తెల్లవారుజామున పారిశుద్ధ్య విధులకు వెళ్తున్న గాంధీనగర్ కు చెందిన పర్లపేల్లి భాగ్య, మాడుగుల విజయలపై క్షణాల్లో దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. అంతేగాక సానిటరీ సూపర్వైజర్ ఆరెల్లి రమేష్ ను సైతం కుక్క దాడి చేసి కరవడంతో గాయపడ్డాడు. అలాగే మామిండ్లవాడలో ఇరువురు పారిశుధ్య సిబ్బందిని కరచి తీవ్రంగా గాయపరిచింది. ఒకేసారి వేరువేరు చోట్ల ఒకే కుక్క ఆరుగురు పారిశుద్ధ సిబ్బందిని కరవడం పలువురుని విస్మయానికి గురిచేస్తుంది. అదే కుక్క డిసిఎంఎస్ కాంప్లెక్స్ మీదుగా గాంధీనగర్ వైపు వెళ్తుండగా మున్సిపల్, కుక్కలు పట్టే ప్రత్యేక సిబ్బంది దానిని పట్టుకొని కర్రలతో బాధి చంపారు. గాంధీనగర్ కు చెందిన ఇద్దరిని ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స జరిపి వరంగల్ ఎంజీఎంకి పంపించారు. మామిండ్లవాడలో గాయపడ్డ ఇద్దరికీ స్థానిక పల్లె దవఖానలో ప్రథమ చికిత్స చేసి ప్రైవేటు ఆసుపత్రికి రేఫర్ చేశారు. కాగా వీది కుక్కలను పట్టుకునేందుకు హైదరాబాదు, వరంగల్ నుండి ప్రత్యేక సిబ్బందిని రప్పించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్ తెలిపారు. రెండు మూడు రోజుల వరకు కుక్కలు పెంచుకునేవారు తమ సొంత కుక్కలను ఇంటిలోనే ఉంచుకోవాలని వీధులలో వదిలితే కుక్కలు పట్టేవారు వాటిని పట్టుకొని గుర్తు తెలియని ప్రాంతానికి తరలిస్తారని వారు తెలిపారు. వీధి కుక్కల బారిన ప్రజలు పడకుండా రక్షించేందుకే ఇలాంటి చర్యలు తీసుకున్నామని, చిన్నపిల్లలు, పెద్దలు, వృద్ధులు కుక్కల బారిన పడకుండా ఉండేందుకు పిల్లలను వీధులలో ఒంటరిగా వదల వద్దనీ చెప్పారు. కుక్క కాటు నుండి ప్రజలను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కావద్దని చైర్ పర్సన్ స్పష్టం చేశారు. ఏరియా ఆసుపత్రిలో కుక్కకాటుకు సంబంధించిన రాబిపూర్ ఇంజక్షన్లను, మందులను అందుబాటులో ఉండేలా అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.



# ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలభిషేకం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఏకకాలంలో రూ 2 లక్షల రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి లక్ష లోపు అరుణ మాఫీ చేసిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిన మండల రైతు సోదరులు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ , అధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి , చిత్ర పటాలకు అంబేద్కర్ సెంటర్లో పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ చేర్మెన్ రావుల హరీష్ రెడ్డి ,మండల పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ , యస్ టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ , సూరిపల్లి పిఎ సి ఎస్ చెర్మెన్ గంట దామోదర్ రెడ్డి , రామాలయ కమిటీ చైర్మన్ కోమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి , ఎండి షబ్బీర్, అంజనేయ దేవాలయం చేర్మెన్ బెజ్జంకి వేంకటేశ్వర్లు , ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు , కిసాన్ సెల్ మండ అధ్యక్షులు గై లక్ష్మణ్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు , సుబ్బారెడ్డి , మాజీ జడ్పిటిసి , మాజీ సర్పంచ్ లు, యూత్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ ,ఈదూనూరి సాయి కృష్ణ , ఈదూనూరి దిలీప్, మార్కెట్లో డైరెక్టర్ లు ,సోసైటి డైరెక్టర్ లు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రుణమాఫీ తో రైతు కళ్ళల్లో ఆనందం..వొడితల ప్రణవ్

- రుణమాఫీ రాష్ట్ర,దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం..
- ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి సిఎం రేవంత్ రెడ్డి మాత్రమే దక్కుతుంది..
- ఆదర్శ రైతుతో ప్రణవ్ బైక్ ర్యాలీ ద్వారా రైతు వేదికకు చేరిక.
- మాట ఇచ్చామంటే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ.
- గతంలో వైఎస్ఆర్,ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ.
- పంద్రాగస్టు వరకు 2 లక్షల పూర్తి రుణమాఫీ చేసి తీరుతాం.
- హుజురాబాద్ రైతుల,కాంగ్రెస్ పార్టీ పక్షాన సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,సిఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు.
- రుణమాఫీ ప్రారంభం కాగానే చిరుజల్లులతో దీవించిన వరుణుడు.
- వదంతులు ప్రతిపక్షాల కుట్ర,రుణమాఫీ అర్హులైన అందరికీ చేస్తాం.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



వ్యవసాయం దండుగా అన్న నానుడు నుంచి వ్యవసాయం,వ్యవసాయం చేసే రైతు బాగుపడాలని ఆలోచించే ఒకే ఒక్క పార్టీ కాంగ్రెస్ అని,రైతుల కళ్ళల్లో ఆనందమే తమ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.

రైతులకు రుణమాఫీ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి అనే ఆదర్శ రైతుని స్వయంగా ప్రణవ్ బైక్ పై వెంటబెట్టుకుని,100 మంది రైతులతో భారీ బైక్ ర్యాలీగా రైతు వేదికకు వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించే టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు,లక్ష లోపు ఉన్న రైతుల రుణాలను రుణమాఫీ కోసం ప్రభుత్వం 7 వేల కోట్లను రైతుల అకౌంట్లో జమ చేసిందని తెలిపారు.అనంతరం రైతులతో కలిసి స్వీట్లు పంచుతూ బాణాసంచా కాల్చి రైతులకు శుభాకాంక్షలు తెలిపారు,రాబోయే రోజుల్లో రైతు ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు.దేశ,రాష్ట్ర చరిత్రలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఏకకాలంలో 31 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నామని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒకేసారి రుణమాఫీ జరుగుతుంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తప్ప ఏ ప్రభుత్వాలూ ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోలేదని అన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ రైతుల పక్షాన, కాంగ్రెస్ పార్టీ నాయకుల పక్షాన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వాలు రైతులకు కన్నీళ్లు మిగిల్చగా రుణమాఫీ పేరుతో కాలయాపన చేసి పూర్తిగా రుణమాఫీ చేయకుండా బ్యాంకుల చుట్టూ తిప్పించుకున్నారని కానీ రేవంత్ రెడ్డి సర్కార్ రాగానే చెప్పిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నారని,రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఆగస్టు 15 లోపు పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నమని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అందరికీ చేస్తామని అన్నారు.గత ప్రభుత్వాలు 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిన అవన్నింటినీ అధిగమించి 7 నెలల్లో రైతులకు ఇచ్చిన మాట తప్పవద్దనే ఉద్దేశం కొద్దీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ఇటు రైతుల సంక్షేమాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ చూస్తుందని అన్నారు.ఇప్పటికే ఆరు గ్యారంటీల ద్వారా ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నామని రుణమాఫీ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామని వారు అన్నారు.లక్ష వరకు ఉన్న రుణాలను గురువారం రోజు సాయంత్రం వరకు వారి అకౌంట్లో డబ్బులను ప్రభుత్వం వేస్తుందని,రెండవ విడుతలో లక్ష 50 వేల ఉన్న వరకు రుణాలను ఈ నెలాఖరు వరకు మాఫీ చేస్తామని,పంద్రాగస్టు వరకు రెండు లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పారు.రుణమాఫీకి సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత బ్యాంకు వెళ్లి అక్కడ తమ యొక్క సమస్యను పరిష్కారం చేసుకొనటానికి నోడల్ ఆఫీసర్ ఉంటాడని అక్కడ తమ యొక్క సమస్యను తీర్చుకోవాలని సూచించారు.రుణమాఫీ విషయంలో రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని అర్హులైన అందరికీ రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు.

# కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్నకు జోహార్

### ఎం గిరి న్యూ డెమోక్రసీ నాయకులు...



**ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్**

బోనకల్ మండలం గోవిందాపురం(ఎల్ ) గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు ఏం గిరి మీడియాతో మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్ర శేఖర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణరాష్ట్ర నాయకులు, రాయల చంద్రశేఖర్ అన్న కి జోహార్లు.చదువుకునే రోజుల నుండి పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాజకీయాలతో జీవితాన్ని ప్రారంభించిన ఉద్యమం నుండి నేటి రైతంగ పోరాటాల వరకు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన నాయకుడు.పార్టీ నిర్మాణం పై పట్టు ఉన్న లీడర్. పార్టీ క్యాడరకు రాజకీయ క్లాసులు బోధించేవాడు గతి తార్కిక భౌతిక వాదం క్లాసుని మంచిగా వివరించేవాడు .ఎన్నో ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహించిన నాయకుడు. ఎప్పుడు నవ్వుతూ . మాట్లాడేవాడు ఢిల్లీలో జరిగిన రైతంగ ఉద్యమంలో తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే వారిని సమన్వయం చేసేవాడు ఆ ఉద్యమంలో కూడా మంచి సంబంధాలు ఏర్పడ్డాయిఅకస్మాత్తుగా రైలు ప్రమాదంలో మరణించాడు అంటే నమ్మలేకపోతున్నాం నిత్యం కళ్ళముందే కనబడే ఒక నాయకుడు ఒక్కసారి అకస్మిక మరణం అంటే ఆశ్చర్యపోతున్నాం .కామ్రేడ్ చంద్రశేఖరన్న మరణం మరువలేనిది అన్నకు మరొకసారి జోహార్లు సంతాపాన్ని తెలియజేస్తున్నాను కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు సానుభూతిని తెలియజేస్తున్నాను.

# ఎన్నికలలో నామినేషన్ల ఉపసంహారణలు...




ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి :

ఈనెల 23 న ది అడ్వకేట్స్ సహకారం గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ కరీంనగర్ కు జరగబోయే ఎన్నికలలో గురువారం నామినేషన్ల ఉపసంహరణ లు అనంతరం తుది పోరులో నిలిచే అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారి ఏ కరణ్ కుమార్ విడుదల చేశారు.ఎస్ సి/ఎస్ టి ఒక్క డైరెక్టర్ కు గాను 5 గురు నామినేషన్లు దాఖలు చేయగా,ఇద్దరు ఉపసంహరించుకున్నారు, రెండు మహిళా డైరెక్టర్ లకు ముగ్గురు పోటీలో ఉన్నారు, జనరల్ కేటగిరీలో 06 డైరెక్టర్ల కు గాను 26 మంది నామినేషన్ వేయగా, నలుగురు ఉపసంహరించుకున్నారు. మొత్తం తొమ్మిది డైరెక్టర్లకు పోటీ జరుగుతుందని అదేవిధంగా తుది పోరులో పోటి పడుతున్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించామని ఎన్నికల అధికారి తెలిపారు.

# అన్నదాత సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మకం.

**ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి**



అన్నదాత సంక్షేమం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం సంతోషమని, ఇందులో భాగంగా మొదటి విడతలో రాష్ట్రంలోని 11.50 లక్షలకు మంది రైతులకు రూ. 6098 కోట్లు ఏకకాలంలో రుణమాఫీ అమలు చేసిన ఘనత రేవంత్ సర్కార్ దేనని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన శుభపరిణామమని కొనియాడారు. దేశానికి అన్నం పెట్టే రైతున్న అప్పుల ఊబి నుండి ఆశల సాగు క్షేత్రం వైపు నడిపించే బృహత్తర సాహసం రైతు రుణమాఫీ పథకం అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేస్తున్నామని పేర్కొన్నారు. రైతు రుణమాఫీతో పెద్దపల్లి నియోజకవర్గంలో దాదాపు 17 వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. మరో 2 వేల మంది రైతులకు వివిధ బ్యాంకుల్లో పొందిన రుణాలకు రుణమాఫీ వర్తించేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వెన్నంటి ఉంటుందని అభయమిచ్చారు. రానున్న పంటకాలానికి సన్న వడ్లను క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించారు. రైతు బీమా, పంటల బీమా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రుణమాఫీతో పెద్ద ఎత్తున రైతులు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. ఈ దశాబ్ధపు అతి పెద్ద వేడుక, రైతన్నలకు రుణమాఫీ పండుగ అని ఎమ్మెల్యే కొనియాడారు. రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర మంత్రులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుండి బైక్ ర్యాలీతో వెళ్లి జెండా చౌరస్తా వద్ద బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని మంత్రి కోమటిరెడ్డి కి వినతి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా//**



ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎల్ఏ ఆఫీస్ లో వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ ఎమ్మెల్యే రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు 15 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఫిబ్రవరి 9న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మెల్యేల కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇవ్వడం జరిగినది.ఆశా వర్కర్స్ గత 19 సంవత్సరాలుగా కనీస వేతనానికి నోచుకోకుండా అనేక పని భారంతో కాలమెల్లదిస్తున్నారు. మాకు ఏ ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయడం లేదని అన్నారు రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చి కనీస వేతనం ఫిక్స్ వేతనం 18,000 నిర్ణయించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఇన్సూరెన్స్ 50 లక్షలు,పెన్షన్ రూ. 10వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం 5 లక్షలు,పెండింగ్లో రిజిస్టర్ బుక్కులు ,యూనిఫామ్స్, గతంలో పెరిగిన జీతాల ఏరియర్స్, లెప్రసీ పోలియో టీకా, ఎలక్షన్ డ్యూటీ బిల్లులు , ఎగ్జామ్స్ సందర్భంగా పని చేసిన బిల్లులు,తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భీమగాని గణేష్, సలివోజు సైదాచారి, ఆశా కార్యకర్తలు టీ పార్వతమ్మ ,జీ పూలమ్మ, రాజేశ్వరి, ధనమ్మ నాగమ్మ ,ఎల్లమ్మ, శైలజ, స్రవంతి ,రేవతి ,కనకదుర్గ, శారద ,జ్యోతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు రుణమాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమం

ప్రజాగొంతుక,చౌడాపూర్: మండల పరిధిలో ని మరికల్ గ్రామంలోని రైతు వేదికలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన రుణమాఫీ దృశ్య శ్రావణ మాధ్యమ కార్యక్రమం లో స్థానిక నాయకులు,అధికారులు,రైతులు పాల్గొని వీక్షించారు.ఈ సందర్భంగా లక్ష లోపు రుణాలు ఉన్న రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడంతో లబ్ధిదారులు ఆనందన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభులు,ఏడీఏ లక్ష్మి కుమారి,ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ పార్వతి,ఏఈఓ విశ్వనాథ్, సీనియర్ అసిస్టెంట్ లింగప్ప,పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల అధ్యక్షులు అశోక్ కుమార్,నరసింహారెడ్డి,దామోదర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రాము,రామ్మోహన్ శర్మ, శివకుమార్,నరేందర్ ప్రసాద్, చారీ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# మంత్రుల పర్యటనకు అంతా సిద్ధం...

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి

ఓదెల మండలం లో శుక్రవారం కోలనూరు మరియు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో, పెద్దరాతుపల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తుమ్మల నాగేశ్వర్ రావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి,పోన్నం ప్రభాకర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హెలిప్యాడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనం, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ ప్రాంతాలను పరిశీలించి అధికారులకు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు పలు సూచనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం

నియోజకవర్గం కాంగ్రెస్ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్టంలో రైతులకు ఏకకాలంలో గురువారం లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ,సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు బట్టి విక్రమార్క ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతు గత అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం ఇచ్చి మంత్రిమండలి క్యాబినెట్ మీటింగ్ లో బిల్లుకు ఆమోదం తెలిపి 31వేల కోట్లు కేటాయించి 40 లక్షల రైతులకు లబ్ధి పొందే విధంగా రుణమాఫీ చేయడం జరిగింది.వచ్చే నెల ఆగస్టు 15 వరకు రెండు లక్షలు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నామన్నారు. ఇంచార్జి హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ లో ఎనిమిది డివిజన్లలో , కార్పొరేషన్లల్లో , మున్సిపాలిటిలల్లో అధ్యక్షులు కార్యకర్తలు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు బట్టి విక్రమార్క లకు పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , ఏ -బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బి -బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు డాక్టర్.అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, వన్నీరు గణేష్, పెరికె శివ, పండరి రావు, సంతోష్ ముదిరాజ్, పల వెంకటేష్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, జాకీర్, రాధాకృష్ణ, బేకు శ్రీనివాస్, ఎన్ ఎమ్ సీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, దుండిగల్ అధ్యక్షులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువల నిర్మాణం చేపట్టాలి

## ప్రజావాణిలో సిపిఎం వినతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా



నల్లగొండ 11వ వార్డు అర్బన్ కాలనీలో మురికి కాలువలు లేకపోవడం వలన మురికి గుంటలు ఏర్పడి దోమలు పెరిగాయని వెంటనే మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య కోరారు గురువారం 11వ వార్డు సిపిఎం శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ వార్డు కార్యాలయం లో జరుగుతున్న ప్రజావాణి ప్రత్యేక అధికారి జ్యోతి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అర్బన్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేసి డ్రైనేజీ నిర్మించకుండా వదిలేయడం ద్వారా ఇండ్ల నుండి వచ్చే మురికి నీరు రోడ్లమీద పారడం గుంతలు ఏర్పడి దోమలు పెరిగి తీవ్ర అనారోగ్యనికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సిసి రోడ్లు నిర్మాణం చేసిన ప్రాంతాలలో మురికి కాలువలు నిర్మాణం చేపట్టాలని కోరారు. పిచ్చి మొక్కలు పెరిగాయని వాటిని వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ ,శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, సభ్యులు దండెంపల్లి మారయ్య, పల్లె నగేష్, కాలనీవాసులు కోరే అంజయ్య, సంతోష్ కుమార్, పద్మ ,వెంకట్ రెడ్డి, సామెల్, బిక్ష్మయ్య,ఇడిగోటి జగన్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

# మాటిచ్చాం నిలబెట్టుకున్నాం

## దుబ్బచర్ల గ్రామంలో ముఖ్యమంత్రి ఫోటో కి పాలాభిషేకం




**ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 18**



మహేశ్వరం నియోజకవర్గం మరియు మండల కేంద్రం పరిధిలోని దుబ్బచెర్ల రైతు వేదిక క్లస్టర్ లో (తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ రైతు నేస్తం) ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కెఎల్ ఆర్, మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కృష్ణారెడ్డితో కలిసి దుబ్బచేర్ల రైతు వేదిక ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీల కోసం దరఖాస్తు చేసుకోండి ఎంపిడిఓ మంజుల ..



**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..**

ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనకు సంబంధించి గుర్రంపోడ్ మండల ప్రజలు అప్లికేషన్ చేసుకొని ఉండి కరెంట్ బిల్లులు జీరో రానివారు మరియు గ్యాస్ సబ్సిడీ రానివారు ప్రజా పాలనా రశీదు, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు స్లిప్,గ్యాస్ బుక్ మరియు బాండ్ ల జిరాక్స్ తీసుకొని గుర్రంపోడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు అప్లికేషన్ అప్డేషన్ చేసుకోగలరని గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.మంజుల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## -మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందని అందులో భాగంగానే రైతు రుణమాఫీ చేసిందనీ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ప్రతిక్షణం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ప్రజల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం గాజులరామారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ హామీని నెరవేర్చిందని రూపాయి రూపాయి పోగేసి.. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఒకేసారి 31వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేసి దేశంలోని సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. తొలి విడత రైతు రుణమాఫీతో 11 లక్షల 50 వేల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులంతా కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన, అమలుచేస్తున్న అన్ని కార్యక్రమాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.లక్ష్మారెడ్డి, చౌద శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బొబ్బ రంగారావు, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, మోతె శ్రీనివాస్ యాదవ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు. కాంగ్రెస్ నాయకుడు రషీద్ అహ్మద్ ఆధ్వర్యంలో గాజులరామారంలోని శ్రీరామ్ నగర్, ఎన్టీఆర్ నగర్ కు చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు గురువారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మా రెడ్డి, రషీద్,గుమాస్తా మధు, ఖాజా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు నీ రాజీనామా పత్రం ఎక్కడ..?

## కాంగ్రెస్ పార్టీ బలూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రైతు రుణమాఫీ పై మాజీ మంత్రులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ బలూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ స్పందించారు. రుణమాఫీని జీర్ణించుకోలేకనే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అయన అన్నారు. ప్రతిపక్ష నాయకులుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచిని హర్షించాల్సింది పోయి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ గురువారం నుండే అమలు అవుతుందని హర్షం వ్యక్తం చేసారు. దేశ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో జరుగుతున్న రుణమాఫీ సువర్ణ అక్షరాలతో లిఖింప దగిన కార్యక్రమం అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు నీ రాజీనామా పత్రం ఎక్కడ అంటూ ప్రశ్నించారు. రైతులను అనవసరంగా అయోమయానికి గురి చేయవద్దని హితవు పలికారు . రైతుబంధు కు రుణమాఫీకి సంబంధం లేదని రైతుబంధు కూడా యధావిధిగా అమలవుతుందని స్పష్టం చేశారు.

# సోనియా,రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లకు పాల అభిషేకం చేసిన నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఈరోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రి పోన్నం ప్రభాకర్ మన రాష్ట్ర మంత్రివర్గం తెలంగాణ రాష్ట్ర అధికార యంత్రాంగం తో కలిసి రైతులకు రుణమాఫీ ప్రారంభించడం జరిగింది. ప్రతి మండలానికి రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి ఒక్కసారి మాట ఇస్తే మాట తప్పరు తెలంగాణ రాష్ట్రం కోసం మాటిచ్చారు మాట నిలుపుకున్నారు రైతులకు రుణమాఫీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ మాటిచ్చింది మాట నిలుపుకోవడం జరిగింది. రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డి చెప్పడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో తనుగుల రైతు వేదిక వద్ద కేక్ కట్ చేసి, స్వీట్ పంపిణీ చేసి, టపాసులు కాల్చి, రేవంత్ రెడ్డి కి బట్టి విక్రమార్క గారికి పొన్నం ప్రభాకర్ ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ అధికారులు కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి వెంకట్ రెడ్డి రామస్వామి పరశురాం సుంకరి రమేష్ పుల్లూరి సదానందం పర్లపెల్లి నాగరాజ్ రజనీకాంత్, పూసాల శ్రీనివాస్, జక్కె సమ్మయ్య ,జక్కె అశోకు రవి, పైడిపల్లి వెంకటేష్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు ...

# రైతు సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం:: రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి


సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా జరిగిన రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 18: రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

గురువారం రాష్ట్ర ముఖ్య మంత్రి రాష్ట్ర సచివాలయం నుంచి శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రి వర్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ములుగు జిల్లా కేంద్రం లో గల రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని పలు రైతుల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీడ్ బ్యాక్ స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చిన 8 నెలల లోపు 2 లక్షల రూపాయలను ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తున్నామని, రెండవ విడతలో లక్షన్నర వరకు, మూడవ విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ పథకం వర్తింప జేస్తామని, రేషన్ కార్డు రుణమాఫీ పథకానికి ప్రామాణికం కాదని, 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ ను అసలు వడ్డీ కలిపి ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింప చేస్తామని సీఎం పేర్కొన్నారు. అనంతరం రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సంద ర్భంగా రైతు వేదికలోరైతులతో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. మాట్లాడుతూ జిల్లాలోని 9 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, మండలల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, ఎపి జి వి బి బ్రాంచి మేనేజర్ రమేశ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# సీ.ఎం చిత్రపటానికి పాలాభిషేకం



గోపాల్ పేట:- రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేసినందుకు సి.ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం లో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి గోపాల్ పేట మండల కేంద్రములో రైతులకు ఏకకాలంలో ఈరోజు లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేయడం జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట మేరకు మూడు విడుదల్లో రుణమాఫీ చేస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మండల మండల జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరహరి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సుధాకర్రావు, ఎల్ల గౌడ్,వెంకటయ్య, మాజీ ఎంపిటిసి శేఖర్,టౌన్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు దేవరాజు,రాజబాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



గోపాల్ పేట :- మండల కేంద్రంలో అర్హులు అయిన అభ్యర్థులకు ఎమ్మెల్యే మెగా రెడ్డి కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారికి అండగా ఉంటుందని తెలిపారు . ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని రైతుల ఆధర్య పడవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ తక్షణమే ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తులు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికి కొత్త పెన్షన్లు తొందరలోనే వస్తాయని తెలిపారు. పింఛన్లు పెంపును చేస్తున్నామని అన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని దీంట్లో రైతులు ఎలాంటి సందేహం చేద్దన్నారు. త్వరలోనే గుడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీరు తీసుకొచ్చి ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల చెరువుల కుంటలను నీళ్లు తెచ్చే బాధ్యత నాపై ఉందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీలో దేశానికే తెలంగాణ ఆదర్శం కావాలి

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- తెలంగాణలో రైతు రుణమాఫీ పథకం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తొలివిడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 వేల కోట్లు జమ చేశామని వివరించారు గురువారం హుజూర్ నగర్ పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు రైతులు,నాయకులు రుణమాఫీ సందర్భంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఇప్పటికే బ్యాంకులకు ఆర్థికశాఖ నగదు జమ చేసిందని ఆమె తెలిపారు. మూడు దశల్లో రుణాల మాఫీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. రెండో విడత రుణమాఫీకి రూ.8 వేల కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. రైతుల ఖాతాల్లో ఆగస్టు 15లోపు నగదు జమ చేస్తామని చెప్పారు. మూడో విడత రుణమాఫీకి రూ.15 వేల కోట్లు అవసరమని అంచనా వేసినట్లు వివరించారు.పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుందని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ దేశానికి తెలంగాణ మోడల్ ఆదర్శంగా ఉండబోతుందని ఉద్ఘాటించారు. ఎనిమిది నెలల్లో రుణమాఫీ హామీని నెరవేర్చి దేశంలోనే తలెత్తుకునేలా ఉన్నామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి పేర్కొన్నారు. 'కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం..''కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైంది. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. తొలి విడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ. తొలి విడత రైతుల ఖాతాల్లో 6,098 కోట్లు జమ చేస్తున్నాం. రైతుల అప్పులు రూ.2 లక్షల వరకు చెల్లిస్తామని హామీ ఇచ్చాం. రెండో విడతలో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ చేస్తాం. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తాం. మూడు విడతల్లో రూ.31 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తాం. ఆగస్టు 15లోగా రూ.2లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ చేస్తాం. రేషన్‌కార్డు ప్రామాణికంగా రుణమాఫీ చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. రుణమాఫీకి ప్రామాణికం పాస్ పుస్తకమే.. రేషన్‌కార్డు కాదు. గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసింది. ప్రతి నెలా రూ.7వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. జీతాలు, పింఛన్ల కోసం రూ.5వేల కోట్లు కేటాయిస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజు డిసెంబర్ 9. తెలంగాణ కల సాకారం చేసిన సోనియా జన్మదినం డిసెంబర్ 9. డిసెంబర్ 9 అనేది మనందరికీ పండుగ రోజు" అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ తెలంగాణ ప్రదేష్ కాంగ్రెస్ సేవదళ్ సూర్యపేట్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతాల రెడ్డి రజిత,మహిళ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సావిత్రి,అజర్ పాషా,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హామీలు నెరవేర్చాలి

గోపాల్ పేట:- బీసీల హామీల నెరవేర్చాలని బీసీ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం మండల కేంద్రంలోని బీసీ సంఘాల నాయకులు (ముదిరాజ్) కులాన్ని బి సి డి నుండి బీసీ ఏ లో కలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని దాన్ని నెరవేర్చుకోవాలని ఎమ్మెల్యే మెగా రెడ్డికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి గారికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట బాలరాజు మండల అధ్యక్షుడు బోల్లెదుల బాలరాజు వివిధ గ్రామాల అధ్యక్షులు హుస్సేన్ కురుమయ్య రాములు అర్జునయ్య వెంకటయ్య సత్యం రాజు తదితరులు పాల్గొన్నారు





# గూడ్స్ ట్రైన్ కిందపడి వ్యక్తి ఆత్మహత్య.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్ కరీంనవర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి నివాసి అయిన గాజుల పరశురాములు వయస్సు 43 సంవత్సరాలు కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుచు మనస్తాపం చెంది ఈరోజు అనగా తేదీ 18-07-2024 ఉదయం జమ్మికుంట రైల్వే స్టేషన్ కి కొంత దూరంలో గూడ్స్ ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడు అని మృతుని భార్య అనూష వ్రాసి ఇచ్చినది. మృతునికీ భార్య ఇద్దరు పిల్లలు కలరు. ఇట్టి కేసును జి.తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం దర్యాప్తు చేస్తున్నారు.



## చిన్న కొర్పోల్ గ్రామంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ గ్రామంలో లక్ష రుణమాఫీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు లక్ష రుణమాఫీ చేసిన ఆనందంలో చిన్న కొర్పోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి యాకయ్య , ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు రైతులు సంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమంలో బత్తిని ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆత్మకూరి శ్రీనివాస్, చింతల వేణుగోపాల్, గంగపురి చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ మూడు ఆర్ లాల్ , బొడ్డు మొగిలి, కొయ్యడ సంతోష్, కునుసోత్ శ్రీనివాస్ , చింతల నవీన్, కొండపల్లి వెంకన్న, కొయ్యడా ఐలయ్య, భానోత్ జగదీష్, భానోత్ మోహన్, అన్నే బోయిన రాజు, లింగాల మల్లేష్, తోగరు రాజు, రైతులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ సంబరాలలో పాల్గొన్న జవాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్లతెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆనాడు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రూపాయల మేర రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టిందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఇందులో భాగంగా ఈరోజు లక్ష రూపాయల వరకు రైతు ఖాతాలో నగదు జమ చేసిన సందర్భంగా కోరుట్ల మండలం ఐలాపూర్ క్లస్టర్ లో జరిగిన సంబరాల కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తుందని అన్నారు ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయలు రుణం మొత్తం కూడా మాఫీ చేస్తుందని అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ ఏలేటి మహిపాల్ రెడ్డి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కృష్ణారెడ్డి శశిధర్ రెడ్డి నాయిని సురేష్ ముక్కెర లింబాద్రి బొంబాయి రమేష్ రైతులు పాల్గొన్నారు

## పిడుగు పడి మృతి చెందిన కుటుంబాన్ని ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

ప్రజా గొంతుక జులై 18 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి



దమ్మపేట మండలం జమేధార్ బంజర్ గ్రామానికి చెందిన ఇద్దరు సోదరులు బుర్ర చందు వయస్సు15 సంవత్సరాలు,మరియుసిద్దు వయస్సు13 సంవత్సరాలు తమ పొలం లోకి వెళ్ళారు.ఉన్నపళంగా పిడుగు పడడంతో అక్కడికక్కడేమరణించారు.విషయం తెలుసుకున్న అశ్వారావుపేట మాజీ ఎమ్మెలేమెచ్చానాగేశ్వరరావువారి నివాసానికి వెళ్ళి పిల్లల కుటుంబసభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేసారు.అలాగే మరో ఇద్దరికి గాయాలు అవ్వడంతో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాసం ప్రసాద్,దారా యుగంధర్,అబ్దుల్ జిన్నా,మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు,యార్లగడ్డ శ్రీను,రూప వంశీ,తదితరులు ఉన్నారు.

# బోనకల్ రైతు వేదిక నందు రైతు రుణమాఫీ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



బోనకల్ రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్సు(దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి సచివాలయం నుంచి రుణమాఫీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంబించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడి వారు తీసుకున్నటువంటి రుణాల వివరాలు, వారికి ఉన్నటువంటి వ్యవసాయ సాగు భూమి వివరాలు, కుటుంబ స్తితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో లక్ష రూపాయలు వరకు ఉన్నటువంటి వ్యవసాయ రుణాలను మాఫీ జమచేయడం జరిగింది.మండల వ్యాప్తంగా మొదటి విడతలో 3844 మంది రైతులు లబ్ధిపొందారుఈ కార్యక్రమంలో భాగం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గోవిందాపురం ఏ గ్రామ రైతులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరావు కి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ మండలం జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు మండల పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు మండల వైస్ ఎంపీపీ రమేష్ కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు బండి వెంకటేశ్వర్లు గోవిందాపురం ఏ గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు మాజీ సర్పంచులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు.

బాణసంచాలతో కాల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జూలై 18: జిల్లా కేంద్రములో, ములుగు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యములో, రైతు రుణమాఫీనీ హర్షిస్తూ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభి వృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపు మేరకు బైక్ ర్యాలీ నిర్వహించి, ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి వర్యులు సీతక్క, తుమ్మల నాగేశ్వరావు ల చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటు పడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీదనీ అన్నారు. తెలంగాణలో ముఖ్యమైన జల ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హాయంలోనే నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు.వ్యవసాయానికి పునర్వైభవం తీసుకువచ్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపననీ అన్నారు. అందులో భాగంగా 2 లక్షల రూపాయల రుణమాఫీని ఒకే దఫాలో చేయడంతో రైతులంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిట్టుమిల్లి రంజిత్ గుప్తా పెద్దమ్మ చిట్టి మిల్లి రేణుక ఇటీవల మృతిచెందగా గురువారం రోజున సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పట్టణంలోని మృతురాలి ఇంటికి వెళ్లి రంజిత్ గుప్తా తో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ అల్లాడి శ్రీనివాస్ నే తి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ లక్షలోపు రైతులకు రుణమాఫీ చేసినందుకు గాను కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రైతు ఎడ్ల బండికి పూలమాలవేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కి రేవంత్ రెడ్డికి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఈ జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ఇన్చార్జి మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్రమల రవి ఎండి సలీం ఐ ఎన్ టి సి మాజీ నాయకులు లింగంపల్లి లింగారావు పాతకాల అనిల్ పనికిల శ్రీకాంత్ ఏ.ఋషి ఓదెలు కోరే సదానందం భువనగిరి ప్రశాంత్ పాతకాల రమేష్ అనిల్ రమేష్ కిషన్ సతీష్ కమలాకర్ సుధాకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ లీకేజీ ముగ్గురికి గాయాలు



గోపాల్ పేట:- మండలం లోని మున్ననూరు గ్రామంలో గ్యాస్ సిలిండర్ లీకై ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం మున్ననూరు గ్రామానికి చెందిన సోడా వెంకటయ్య తిరుపతమ్మ దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు వీరికి ఇద్దరు కుమారులు వీరు హైదరాబాద్ లో ఉంటారు గురువారం మధ్యాహ్నం అటుగా వెళ్తున్న ఇండియన్ గ్యాస్ డెలివరీ బాయ్ ని వెంకటయ్య తన ఇంట్లో భారత్ గ్యాస్ సిలిండర్ లీకేజి ఉందని తీసుకెళ్ళారు మరమ్మత్తులు చేయిస్తూ ఉండగా అకస్మాత్తుగా మంటలు అంటుకొని వెంకటయ్య చిట్టెమ్మ డెలివరీ బాయ్ శివశంకర్ కి తీవ్ర గాయాలయ్యాయయి గమనించిన స్థానికులు వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు ఒకటి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ కు తరలించారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# జనగామ కవులకు ఘన సన్మానాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (జూలై 18):



గీత ఫౌండేషన్,తెలుగు భాషా చైతన్య సమితి సంస్థల సమన్వయంతో

యాదాద్రి వైభవం 02 కవితా సంకలన ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా కవి సమ్మేళనంలో పాల్గొన్న జనగామ కవులను ఘనంగా సన్మానించారు.ఈ కవి సమ్మేళనం గురువారం హైదరాబాదులోని రవీంద్ర భారతి మినీ కాన్ఫరెన్స్ హాల్లో వైభవంగా నిర్వహించారు.కవి సమ్మేళనంలో జనగామ జిల్లాకు చెందిన కవులు పాల్గొని కవితా గానంలో యాదగిరీశుడిని కొలుచుకున్నారు.జనగామ నుండి కవులు లగిశెట్టి ప్రభాకర్,డాక్టర్ వేముల సదానందం,మసురం రాజేంద్రప్రసాద్,అంకాల సోమయ్య, జోగు సుదర్శనం పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ మహిళా నాయకురాళ్ళు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: దేవుళ్లందరి ఆశీర్వాదాలతో మాజీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని బిఆర్ఎస్ మహిళా నాయకురాళ్ళు అన్నారు. మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక సాయిబాబా దేవాలయంలో పూజలు నిర్వహించి ఆలయం ఎదుట యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవ చేయాలన్నదే జగదీష్ రెడ్డి లక్ష్యమని ఆయన నుంచి నేర్చుకున్న దానిలో భాగంగానే ఈ రోజు యాచకులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. సూర్యాపేటలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు పది ఏళ్లపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజలందరి ఆశీస్సులతో మాజీమంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా నాయకురాళ్ళు కౌన్సిలర్ నిమ్మల స్రవంతి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ సల్మా మస్తాన్, బీ ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సారంగుల కరుణశ్రీ, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు చనగాని అంజమ్మ, నల్లపాటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఆత్మీయ సత్కారం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం పైడి మడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బదిలీలపై వెళ్తున్న రాష్ట్ర ,జిల్లా, దశాబ్ది ఉత్సవాల్లో ఉత్తమ అవార్డు గ్రహీతలకు పైడిమడుగు ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంబటి వెంకటరాజం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు ఎండి ఫస్యుద్దిన్ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ఉత్తమ అవార్డు గ్రహీత బాలాజీ గంగాధర్ మరియు బదిలీలపై వెళ్తున్నటువంటి అంబటి వెంకటరాజం, శ్రీనివాస చారి, పసియుద్దిన్,చాందిఖాన్ ,అంజయ్య , నల్లమల సుధాకర్ ,రాజేశం, రికార్డ్ అసిస్టెంట్ శంకర్ లను గ్రామ అభివృద్ధి కమిటీ ,గ్రామ ప్రజలు , పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సి.హెచ్ ఆనంద్ ,పైడిమడుగు ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ సభ్యులు సత్యం రెడ్డి ఆడెపు గణేష్ ,అండ్ వీడీసీ చైర్మన్ నరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గడి కొప్పుల మాధురి గోపాల్ మాజీ గ్రామ సర్పంచ్ బ్రహ్మ భీమారెడ్డి . అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ. ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు కాసోజిలక్ష్మి .పిన్నెం శెట్టి శంకర్, గాంధారి శ్రీనివాస్ ,పెద్ది గంగారెడ్డి ,తిరుపతి గౌడ్, జనార్ధన్, భీమరాజు మరియు పాఠశాలకు విచ్చేసిన నూతన ఉపాధ్యాయులను గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మధిర పోలీసుల అదుపులో అక్రమ ఇసుక రవాణా లారీ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఆంధ్ర నుండి ఖమ్మం వెళుతున్న అక్రమ ఇసుక లారీని అదుపులోకి తీసుకున్న టౌన్ ఎస్ఐ సంధ్య.ఆంధ్ర మొగుళూరు కంచికచర్ల నుండి ఖమ్మం కు అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ ని వైస్సార్ సెంటర్ వద్ద మధిర టౌన్ ఎస్ఐ సంధ్య తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించి మధిర టౌన్ %జూం% లిమిట్స్ లో పట్టుకుని ఎస్ కె మహమ్మద్ పకీర్ తండ్రి పేరు జాన్, మొగుళూరు, కంచికచర్ల అనే వ్యక్తి పైన 318(4) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా జరిగితే ఇక సహించేది లేద ని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి 9 మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కే అనిల్ కుమార్, ములుగు.

ములుగు జూలై 18: రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా, రైతు ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు, పిఎస్ సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సి ఈ ఓ లు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 12,906 మంది రైతులకు రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందని తెలిపారు.రెండవ విడత ఈ నెల 31 నుండి ప్రారంభం అవుతుందని అన్నారు.బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసా గించాలని అన్నారు. రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ నంబర్, బ్యాంక్ వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన రుణ వివరాలు, రుణమాఫీ జరిగిన తరవాత మిగిలిన రైతుల వివరాలు కూడా సేకరించాలని, ఋణ మాఫీ వచ్చిన వారి వివరాలు, రాని వారి వివరాలు పక్కగా ఉండాలన్నారు.భ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.రైతు ఋణ మాఫీ ప్రారంభో త్సవ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు. బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని, రైతులు రుణమాఫీకి దరఖాస్తు చేసేప్పుడు తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంక్ పాసు పుస్తకాల జిరాక్స్ కాపీలను జతపరచాలని ఆయన పేర్కొన్నారు.2023 డిసెంబర్ 09 వ తేది వరకు బ్యాంకుల్లో పంట ఋణాలు తీసుకుని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు ఋణ మాఫీ ఉంటుందని తెలిపారు.గ్రామ, మండల, జిల్లా స్థాయి లో ఋణ మాఫీకి సంబంధించి అర్హుల యొక్క జాభితా వ్యవసాయ శాఖ ద్వారా బ్యాంకులకు తెలియపరచడం జరుగుతుందని అన్నారు. రుణమాఫిలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని 9 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని మండల ల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకో వాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, లీడ్ బ్యాంక్ అధికారి డి సి ఓ సర్దార్ సింగ్, వ్యవ సాయ శాఖ అధికారులు, పిఎస్ సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సి ఈ ఓ లు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

శయన ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు కోరుట్ల పట్టణంలోని సాయిబాబా ఆలయంలో గురువారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు, వేద ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేశారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మునిసిపల్ కౌన్సిలర్ లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఆడెపు కమల మధు తదితరులు ఉన్నారు

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు...



మనోహరాబాద్ 18జూలై(ప్రజా గొంతుక)

ప్రభుత్వ భూమిని ఎవ్వరైనా ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.గురువారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని కాళ్ళకల్ గ్రామ శివారులో గల సర్వే నెం. 368, 369 లలోని మొత్తం విస్తీర్ణం 7.21 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి, ప్రభుత్వ భూమి అనే సూచిక బోర్డును పాతడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు.ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించినట్లైతే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్,మండల సర్వేయర్ దత్తస్వరూర్,సిబ్బంది పాల్గొన్నారు.

# వస్త్రాల నిలువలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా //



పేదలకు జనతా వస్త్రాల పంపిణీ చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలిగంజి మురలీధర్కోట్లాది రూపాయల విలువ కలిగిన వస్త్రాలు రాష్ట్రంలో అమ్ముడుపోక ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వమే నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించి ఆకలి చావులు ఆత్మహత్యలను నివారించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురలీధర్ తెలిపారు గురువారం తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరపున చేనేత పవర్లూమ్ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి సమీక్షా సమావేశంలో చర్చించి అమలు చేస్తూ చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య ర్ కు ఆన్లైన్ లో వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా మురలీధర్ మాట్లాడుతూ యారన్ సబ్సిడీ నిధులను వెంటనే విడుదల చేసి ( చేనేత మిత్ర) కార్మికుల ఖాతాలలో వేయాలని త్రిఫ్ట్ ఫండ్ (పొదుపు పథకం) నిధులు 11 నెలలుగా పెండింగ్లో ఉన్నవి అవి వెంటనే విడుదల చేసి పెండింగు నిధులు అకౌంట్లో జమ చేస్తూ పథకాన్ని కొనసాగించాలని కోరారు.నేతన్న బీమా పథకాన్ని వయసుతో నిమిత్తం లేకుండా చేనేత, పవర్ లూమ్ కార్మికుల అందరికీ బీమా వర్తింపచేయాలని,రాష్ట్రంలో ఉన్న చేనేత పవర్ లూమ్ కార్మికులందరికీ పని కల్పించి కూలి గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని చేనేత సహకార సంఘాలకు, చేనేత , పవర్ లూమ్ కార్మికుల కు బ్యాంకుల ద్వారా ఇచ్చిన రుణాలన్నీ మాఫీ చేయాలని వారు కోరారు. బతుకమ్మ చీరల తరహా లో జనతా వస్త్రాల కాటన్ చీర ధోతి పేదలకు పంపిణీ చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలని

# విద్యార్థుల ఆరోగ్యమే-దేశ సౌభాగ్యశీ

డాక్టర్ హెచ్ వీరబాబు....

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర మండలం మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో కృష్ణాపురం మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలుర రెసిడెన్షియల్ హై స్కూల్, జూనియర్ కాలేజ్ నందు వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావు విద్యార్థులకు చేతుల శుభ్రత, శారీరక శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, జ్వరాలు, ఆటలు,ఫిట్నెస్ పై ఆరోగ్య అవగాహనకల్పించడం జరిగినది. విద్యార్థులు భోజనశాల, భోజన పదార్థాలను పరిశీలించి రుచి చూసి సంతృప్తి వ్యక్తపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంజేపీ ప్రిన్సిపల్స్ శ్రీమతి సుష్మ,శ్రీమతి రేగండ్ల శ్రావణి, హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావు స్టాఫ్ నర్స్ శాంత కుమారి, ప్రవల్లిక ఫిజికల్ డైరెక్టర్ పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

రుణమాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 18/07



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రుణమాఫీ కార్యక్రమం ప్రారంబించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాము అని తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయబోతున్న సందర్భంగా మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్నామని ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి మోసం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని ప్రజలకు నెరవేరుతుందని రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి ,బాసని రవి, దుబాసి కృష్ణమూర్తి , గజ్జి ఐలయ్య, మారేపల్లి రవీందర్, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రుణమాఫీతో మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం

కోటపల్లి మండలంలో 2,045 మంది రైతులకు లబ్ది

హర్షం వ్యక్తం చేస్తూ రైతుల సంబరాలు

ప్రజాగొంతుక: జులై 18 : కోటపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొదటి విడత రైతు రుణమాఫీలో భాగంగ మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి రైతు వేదికలో ముఖ్యమంత్రి ద్వారా దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా కోటపల్లి రైతు వేదికలో లక్ష రూపాయల లోపు వివిధ బ్యాంక్ లలో 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 వరకు ఉన్న రుణాలను గురువారం నేరుగా వారి ఖాతాలలో వేసి మాఫీ చేశారు. ఈ అంశాన్ని ఉద్దేశించి దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ముఖ్య మంత్రి, వ్యవసాయ మంత్రి, కేబినెట్ మంత్రులు సచివాలయం నుండి రైతులతో చర్చించి వారి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ రైతు రుణమాఫీ ద్వారా కోటపల్లి మండలములో 2,045 మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగానే అమలు చేసినందుకు మండలంలోని రైతులు సంతోషముతో సంబరాలు జరుపుకుంటూ, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సి పురాణం సతీష్, మండల ప్రత్యకాధికారి వినోద్ కుమార్, ఏ ఓ మహేందర్, ఏఈఓలు రాజ్ కుమార్, వైష్ణవి, శేఖర్, అనుష, ఎంపిఓ, ఎలక్ట్రిసిటీ ఏఈ, రైతులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం

కాంగ్రెస్ నేత బీపీ నాయక్.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ముఖాల్లో వెల్లువిరిసిన ఆనందం.బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏకకాలంలో రైతు రుణమాఫీ నిధులు విడుదల కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న యువనేత బీపీ నాయక్ ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ ఆనాడు వరంగల్ రైతు సంఘర్షణ సభ సాక్షిగా విపక్ష నేత రాహుల్ గాంధీ "రైతులు తమ కడుపు ఎండబెట్టుకొని మన కడుపు నింపే రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వకుండా అడ్డదిడ్డమైన నల్ల చట్టాలను తయారు చేసి రైతులను నష్టాలను కలిగిస్తూ ఆత్మహత్యలకు గురి చేసిందని. రాష్ట్రంలో కూడా కేసీఆర్ రుణమాఫీ సాధ్యం కాని పని అని అలాంటి ఆలోచనలు ఉంటే మానుకోవాలని రైతులను అవహేళన సందర్భాలు ఉన్నాయని అన్నారు".తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు.ఇచ్చిన మాటను నెరవేచ్చే విధంగా కష్టకాలంలోనూ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే లక్షలాది రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం చారిత్రాత్మక ఘటన అని, చరిత్రలో గొప్పగా లిఖించబడ్డ రోజు అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు సహచర మంత్రివర్గ మరియు బ్యాంకర్లు అధికారుల సమన్వయంతో రుణమాఫీ చేయడం రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకమని అన్నారు. రుణమాఫీ గురించి ఊరువాడ రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని. పండించిన పంట ఇంటికొచ్చినంత ఆనందంగా ఉందని పలువురు ఆనంద భాష్పాలు చూపించారని అన్నారు.రైతులకు భరోసా కలిగిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భారీ స్థాయి లో రుణమాఫీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ తమ పరంపర కొనసాగిస్తున్నారని, ప్రజలు, రైతుల మద్దతు వారి ఆశీస్సులు ఈ ప్రభుత్వాన్ని ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో మిగిలిన ఋణాలను కూడా మాఫీ చేయాలి, ములుగు జిల్లా సిపిఐ నాయకులు.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జూలై 18: కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన సిపిఐ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జున రావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ , మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన అన్ని కార్యక్రమాలు అమలు చేయాలని, అలాగే ఋణాల మాఫీ విషయంలో కటాఫ్ తేదీ అనేది సరైనది కాదనీ, గత ప్రభుత్వంలో మిగిలిన ఋణాలను కూడా మాఫీ చేస్తామని ఎన్నికల ముందు చెప్పారనీ ,రీ షెడ్యూల్ ఋణాలకు మాఫీ వర్తింప




చేయాలని, 2024 డిసెంబర్ నుకటాఫ్ గా ప్రకటించాలనీ, ఎలాగైనా ఋణమాఫీ రైతులను తగ్గించాలని చూడకూడదని అన్నారు, అలాగే పహనీ నకల్ ద్వారా పొందిన ఋణాలను కూడా మాఫీ చేయాలనీ, భూసమస్యలు పరిష్కరించా లని, అలాగే ములుగు మండలంలోని బొగ్గుల వాగు పైన డ్యామ్ నిర్మించాలని, వృద్దులకు వికలాంగులకు, వితంతువులకు ,పెంచిన పించిండ్లను అలాగే కొత్త పించండ్లను వెంటనే అందించాలని స్వంత స్థలాలు ఉన్నవారికి రూ.500000/-, లక్షల రూపాయలు వెంటనే అందించాలని, నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, జిల్లా సమితి సభ్యులు జక్కుల అయిలయ్య, ఇంజం కొమురయ్య, అమ్జద్ పాష, బండి నర్సయ్య,గుంజె శ్రీనివాస్, గణేష్, మాతంగి శ్యాంసుందర్, బోడ రమేష్, మామిడి నటరాజ్,కొయ్యడ లక్ష్మి,సదయ్య పరంసింగ్, రాజన్న, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్టు

# ఎక్సైజ్ సీఐ తాతాజీ

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 18/07



హనుమకొండ జిల్లా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఈరోజు ఉదయం రూట్ వాచ్ నిర్వహించి శాయంపేట మండలం సూర్య నాయక్ తండ నుండి వసంతపూర్ వైపు గుడుంబా తరలిస్తున్న జరుపుల లింగా నాయక్ గుగులోతు ధర్మ ఇద్దరి వద్ద 20 లీటర్ల గుడుంబా మరియు బండిని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది అని ఎక్సైజ్ తాతాజీ తెలియజేశారు సీఐతోపాటు ఎస్సై జ్యోతి, కానిస్టేబుల్స్ శ్రీనివాస్,అఖిల్, లక్ష్మణ చారి పాల్గొన్నారు

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల, కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ రెడ్డబోయిన హరికుమార్ జన్మదిన వేడుకలు పలు పార్టీల నాయకుల, జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసాపేట రవీందర్ రెడ్డి ,జిల్లా సందీప్ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు జంగిలి సాయిబాబా లు శాలువాలతో సత్కరించి కేకులు కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు




పిఎసిఎస్ చైర్మన్ ఆధ్వర్యంలో



కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో




ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఇడుపుల రాజు

ప్రజా గొంతుక / జూలూరుపాడు/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్...

జూలూరుపాడు మండలంలోని పుల్లుడు తండాకు కు చెందిన లావుడియా శాంతి ఇటువలె ఓ ప్రమాదంలో అనారోగ్యపాలై మంచానికే పరిమితమైనది. విషయం తెలుసుకున్న జెపిఆర్ఎస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అతి చిన్న వయసులోనే జె పి ఆర్ ట్రస్ట్ స్థాపించి పేదలకు వికలాం గులకు ట్రస్టు ద్వారా సేవ చేస్తూ పేదల మన్నలను పొందుతున్నారు. ఈ సందర్భంగా రాజును మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నరేందర్. గుమ్మడి హరి. పురేటి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట కేంద్రంలో జిల్లాఅధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు,బచ్చన్నపేట మండల కాంగ్రెస్, పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలిసి పాలాభిషేకం చేశారు.రైతులతో రుణమాఫీ సంబరాల్లో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి బచ్చన్నపేట రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తుందని తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరో సారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యం చెందిందని, గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీ పై అవాక్కులు చెవాకులు పేల్చడం, అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రూ.రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. తెలుపు రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేస్తారని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకానికి ఇప్పటివరకు రూ.635 కోట్ల 52 లక్షలు విద్యుత్ సంస్థలకు చెల్లించిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వల్ల ఏడు నెలల కాలంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి రూ.280 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. రైతు రుణమాఫీని పండుగ వాతావరణంలోనిర్వహించుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాసాపేట రవీందర్ రెడ్డి, ఇజ్జగిరి రాములు, నల్ల నాగుల వెంకటాచారి , జిల్లెల్ల దయాకర్ రెడ్డి, జిల్లా సందీప్, బచ్చన్నపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి రాజేష్ ఖన్నా, ఎండి మసూద్, బాలకిషన్ గౌడ్, చెరుకూరి శ్రీనివాస్, మట్టి బాలరాజు, గంగం బుచ్చిరెడ్డి, ఎద్దు హరీష్, జంగిలి స్వామి, రమేష్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, పిన్నింటి కావ్య రెడ్డి, మండలఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, వేణు వందన, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ఇప్ప శ్రీధర్ రెడ్డి, ఆకిరెడ్డి శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, గణపురం నాగేష్, తిరుపతి రెడ్డి, మాజీ ఎంపిటిసి అంబాల ఆగయ్య, ఆరేళ్ల భాస్కర్, బాబు, చింతల కర్ణాకర్, గంగరబోయిన మహేందర్, గంగరబోయిన ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





